కరీంనగర్ వార్త
గురువారం 26, జనవరి 2023 | 16 పేజీలు

## రాజన్న సేవలో దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్



2లో...

# ఇక నావల్ల కాదు



పేరుకే నేను చైర్మన్‌ని

పెత్తనమంతా ఎమ్మెల్యేదే..

అభివృద్ధి పనులు చేయకుండా అడ్డుపడుతున్నాడు

కవితక్క మనుషులమని ఎమ్మెల్యే అణచివేత

ఎమ్మెల్యేతో నా కుటుంబానికి ప్రాణహాని ఉంది

నా రాజీనామా లేఖను కలెక్టర్‌కు పంపించాను

జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ఎమ్మెల్యే నన్ను వేధించడంతో పాటు,ప్రతి అభివృద్ధిలోనూ అడ్డుపడుతున్నాడని అందుకే జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నానని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు. దొర అహంకారంతో బీసీ మహిళా ఎదగడం చూసి ఓర్వలేక ప్రతి తప్పుకు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తనని బాధ్యుల్ని చేశాడని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శ్రావణి ప్రకటించారు. ఆవిశ్వాస రాజకీయాలు జగిత్యాల బిఆర్ఎస్ పార్టీని పట్టి కుదిపేస్తున్నాయని, చిలికి చిలికి గాలి వానలా మారిన ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు డైరక్షన్ ఇచ్చినప్పటికీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా చైర్‌పర్సన్ భోగ శ్రావణి కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు.

2లో...




2 లో..

## సింగరేణిలో నూతన డైరెక్టర్లుగా

# ఎన్‌వికె, జివిఆర్‌లు..?

### సీఎస్ సమక్షంలో 28న ఇంటర్వ్యూలు..?

**రామగిరి, జనవరి25, ప్రభాతవార్త:** దేశ దేశాలకు వెలుగులనిస్తున్న అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా విరాజిల్లుతున్న సంస్థ సింగరేణి. ఈసంస్థలో ఈనెల 31చివరి రోజుతో సంస్థలోని రెండు డైరెక్టర్ల పోస్టులు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో వాటిని అర్హులైన సీనియార్టీ లిస్టు ప్రకారం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 10మంది జీయంలను సంస్థ గుర్తించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా ఇందులోంచి నూతన డైరెక్టర్‌గా రామగిరి మండలంలోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు (ఏఎల్‌పి) జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్ ఆపరేషన్ డైరెక్టర్‌గా, అదే విధంగా డైరెక్టర్ పిపిగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న జి.వెంకటేశ్వర రెడ్డిలు నూతన డైరెక్టర్లుగా ఎంపికై కొనసాగనున్నారని విశ్వసనీయ సమాచారం.

## 18 సంవత్సరాల యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

16లో...



## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడకుండా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై డిసిపి సిహెచ్.రూపేష్‌తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

2వ పేజీలో...



# ఇక నావల్ల కాదు

మొదటి పేజీ తరువాయి...

ఈ మేరకు రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. జగిత్యాలలో శ్రావణి విలేకరులతో మాట్లాడుతూ ప్రశ్నిస్తున్నామన్న కోపంతో ఎమ్మెల్యే అడుగడుగునా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారు. మీకు పిల్లలు ఉన్నారు, వ్యాపారాలు ఉన్నాయి జాగ్రత్త అంటూ బెదిరిండంతోపాటు డబ్బుల కోసం కూడా డిమాండ్ చేశారన్నారు. డబ్బులు ఇచ్చుకునే పరిస్థితుల్లో తాములేమని చెప్పినా వినిపించుకోకుండా దొరతనపు అహంకారంతో బిసి బిడ్డ ఎదుగుతుందని ఓర్వలేక తనపై కక్ష గట్టారని భోగశ్రావణి దుయ్యబట్టారు. అభివృద్ధి పనులకు అడ్డొస్తూ, తనకు చెప్పకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయవద్దని, హుకూం జారీ చేశాడన్నారు. తాను నరక ప్రాయంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పదవిలో కొనసాగుతున్నానని, నడి రోడ్డుపై అమరవీరుల స్థూపం సాక్షిగా ఎమ్మెల్యేలచే అవమానానికి గురయ్యానని ఆవేదన ఆమె వ్యక్తం చేశారు. తనను ఎన్ని అవమానాలకు గురి చేసినా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగానని, అయినప్పటికి ఎమ్మెల్యేతో పోలీస్తే మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి చిన్నది అంటూ అవమాన పరిచారు. స్నేహితుడి కోసం కొత్తబస్టాండ్ ప్రాంతంలో జంక్షన్ చిన్నగా కట్టిన వ్యక్తి ఎమ్మెల్యే, మూడు సంవత్సరాల నుండి నరకం అనుభవిస్తున్నానన్నారు. చెప్పకుండా వార్డ్ సందర్శనం చేసినా కూడా తప్పే ఇష్టం ఉన్నట్లుగా ఎమ్మెల్యే మాట్లాడుతున్నారు. సమానంగా వర్క్ కేటాయించినా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఒక్క పని కూడా నా చేతుల్లో ప్రారంభించకుండా చేశారని, ట్రాలీలు కొంటే కక్ష పూరితంగా చెప్పకుండా కొన్నామని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారని, కలెక్టర్‌ను కలవద్దని ఎమ్మెల్యే ఆదేశించారని, మీరెంజ్ ఎంత చిన్న ప్రోటోకాల్ పెట్టుకొని అధికారులను ఎలా కలుస్తారని ఎమ్మెల్యే చాలా ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. అనుకూలంగా ఉన్న కొద్ది మంది కౌన్సిలర్లను టార్చర్ చేసి, అందరి ముందు అవమానించే వారన్నారు. జగిత్యాల పట్టణంలో బిసి మహిళననే ఎమ్మెల్యే కక్ష గట్టారని ఆవేదన చెందారు, సంబ్బండ వర్గాలు రాజకీయాలకు పనికిరారా అని కంట తడితో ఆవేదన చెందారు. పేరుకే మున్సిపల్ చైర్‌పర్సన్ అయినా పెత్తనం అంతా ఎమ్మెల్యేదే అని



మండిపడ్డారు. పార్టీకోసమే పని చేస్తామని పలుసార్లు వేడుకున్న కూడా వినకుండా ఎమ్మెల్యే కక్ష గట్టారని, మమ్మల్ని అణచి వేసి ఈ రోజు జగిత్యాల ఎమ్మెల్యే గెలిచారని చైర్‌పర్సన్ అన్నారు. అనేక సార్లు అడిగాం తప్పు ఎక్కడ జరిగిందో, సర్దుకుంటామని తెలిపినా కావాలనే కార్నర్ చేశారని అన్నారు. అవిశ్వాసం ఎమ్మెల్యే ఆడిన డ్రామానేనని, ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. కమిషనర్‌ను బెదిరించి సస్పెండ్ చేస్తానడంతోనే లీవ్‌పై వెళ్లిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అక్క మనుషులమని, ఎమ్మెల్యే అణిచివేతకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే సంజయ్ బెదిరింపులు చేస్తున్నారని, జిల్లా ఎస్పీ నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే అడ్డుపడ్డా అభివృద్ధివైపే ఉన్నామన్నారు. నాకు మాట్లాడే స్వేచ్ఛ కూడా ఎమ్మెల్యే ఇవ్వలేదని, ఆయన స్క్రిప్ట్ ఏ చదవాలని, కవితను కలవకూడదు, కేటిఆర్ పేరు ప్రస్థావించకూడదని హుకూం జారీ చేశారన్నారు. చివరకు కవిత ఇంటికి వచ్చినా వేధింపులకు గురి చేశాడన్నారు. తాను తిరుగుతున్న కారుకన్నా ఎక్కువ ధర కారులో ఎందుకు తిరుగుతున్నావంటూ కూడా వేధించాడని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రతి విషయంలోనూ ఇలాగే వ్యవహరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సహకరించిన సిఎం కెసిఆర్, మంత్రులు కేటిఆర్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీలు కవిత, ఎల్ రమణలకు ధన్యవాదాలు చెప్పిన శ్రావణి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే నుంచి తమకు ఆపద ఉందని తన కుటుంబానికి ఏమైనా జరిగితే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణమని చెప్పారు. మా కుటుంబానికి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీని శ్రావణి కోరారు.

# రాజన్న సేవలో దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్

మొదటి పేజీ తరువాయి...



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందజేయగా ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి ప్రసాదం అందజేశారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాష్ట్ర వైద్య, మౌళిక వసతుల కల్పన అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు స్వామివారి ప్రసాదం అందజేశారు. వారివెంట ఆలయ పర్యవేక్షకులు అల్లి శంకర్, ఆలయ ఇన్స్పెక్టర్ సంకెపల్లి పవన్ కుమార్ ఉన్నారు.

# సింగరేణిలో నూతన డైరెక్టర్లుగా ఎన్‌వికె, జివిఆర్‌లు.?

మొదటి పేజీ తరువాయి...

ఏఎన్‌వికె శ్రీనివాస్ సంస్థలో 1987లో అపాయింట్మెంట్ అయి వివిధ ఏరియాలో వివిధ హోదాల్లో ఇల్లందు 24ఇంక్లైన్, 2011లో శాంతిఖని ఏజెంట్‌గా, సింగరేణి భవన్‌లో, జిడికె 11ఏ, సింగరేణి భవన్‌లో మార్కెంటింగ్ మణుగూరు 21ఇంక్లైన్, కెటికె బిహెచ్‌పిఎల్, సింగరేణి భవన్‌లో మార్కెంటింగ్ తదితర విభాగంలో సంస్థ అభివృద్ధిలో అంకిత భావంతో సంస్థ ఆదేశాలతో విజయవంతంగా పనిచేసిన అనుభవంను ఏన్‌వికె కలిగారు. ప్రసుత్తం ఎన్‌వికె శ్రీనివాస్ ప్రంచనంలో అతిపెద్ద లాంగ్‌వాల్ టేక్నాలాజీ గల అడ్రియాల ప్రాజేక్టుకి జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్ ఆపరేషన్ డైరెక్టర్‌గా కొనసాగనున్నారని విశ్వసనీయ సమాచారం.





**డైరెక్టర్ పిపిగా మణుగూరు జీయం జివిఆర్...?**

వెంకటేశ్వర రెడ్డి (జివిఆర్) సంస్థలో 1983లో అపాయింట్మెంట్ అయి వివిధ ఏరియాలో వివిధ హోదాల్లో పనిచేసిన మొదట అండర్‌గ్రౌండ్, ఓసిపి1లో అసిసెంట్ మేనేజర్‌గా, ఎస్ఆర్‌పిలో, ఆర్‌కె7లో ఏజెంట్‌గా, ప్లాజెక్టు ప్లానింగ్, మణుగూరు, ఆర్జీ2, క్వాలిటీ, సేఫ్టీ, ఎస్టేట్, కార్పొరేట్ తదితర విభాగంలో సంస్థ అభివృద్ధిలో అంకిత భావంతో సంస్థ ఆదేశాలతో విజయవంతంగా పనిచేసిన అనుభవంను జీవిఆర్ కలిగారు. ప్రస్తుత్తం మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న జి.వెంకటేశ్వర రెడ్డి (జీవిఆర్) డైరెక్టర్ పిపిగా కొనసాగనున్నారని విశ్వసనీయ సమాచారం.

**సీఎస్ సమక్షంలో 28న ఇంటర్వ్యూలు.?**

సింగరేణి సంస్థలో ఖాళీ కానున్నా రెండు డైరెక్టర్ల పోస్టుల ఎంపికలో భాగంగా అర్హులైన సీనియార్టీ లీస్టు ప్రకారం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న 11జీయంలకు ఈనెల 28న శనివారం రోజున రోజు సింగరేణి భవన్ హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతత్వంలో సింగరేణి సీఎండీ, కోల్‌ఇండియాలోని బొగ్గు శాఖలోని సెక్రటరీల కమీటీ సమక్షంలో ఇంటర్వ్యూ ఎంపికను పక్రియను కొనసాగించడంకు నిర్ణయం తీసుకున్నట్లు, అదే రోజు అధికారికంగా ప్రకటన వెలువడనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించి డ్రగ్ అడిక్షన్ కేసులు, వివరాలను ఆరా తీశారు. జిల్లాలో మైనర్ విద్యార్థులను డ్రగ్స్, గంజాయి సరఫరా కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. జిల్లాలో మండలాల వారీగా మైనర్లు పాల్గొన్న మాదక ద్రవ్యాల కేసుల సంపూర్ణ వివరాలు శనివారం నాటికి సిద్ధం చేయాలని, కేసుల వారీగా సమీక్ష నిర్వహించాలని తెలిపారు. జిల్లాల అవసరమైన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను, పోలీసుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, జువెనైల్ యాక్ట్ గుర్తించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా అబ్కారీ శాఖ డిపిఈవో ఆర్.మహిపాల్ రెడ్డి, జడ్పి డిప్యూటీ సీఈవో వెంకట చైతన్య, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ టి.చందన, సైకియాట్రిక్ సాత్విక్ మైత్రి, సంబంధిత అధికారులున్నారు.



# ఓటు హక్కును వినియోగించుకోవడం కర్తవ్యంగా భావించాలి



**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఓటు హక్కును వినియోగించుకోవడం అన్నది కనీస కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ సొంత అవసరాలను సైతం పక్కన పెట్టి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే అక్షరాస్యత 70 శాతం దాటిందని, 66 శాతం ఓటుహక్కును వినియోగించుకొంటున్నారని, అందువల్లనే ప్రతి సంవత్సరం 3 శాతంగా ఓటురు నమోదు ఉండాలనే ఉద్ధేశ్యంతో 18 సం॥లు దాటిన ఓటర్లను గుర్తించి నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, అధికారులు సూర్యనారాయణ, తహశీల్ధార్ నాగభవాని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులైన ఓటరును ఘనంగా సన్మానించారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**

మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలో బుధవారం ఎంపీపీ పడిగెల మానస రాజు స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ ఆనందరావు, ఎంపిటిసి బైరినేని రాముతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ కూడా అంధత్వంతో ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇందులో భాగంగా కంటికి సంబంధించిన పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుందని అలాగే చూపు మందగించిన వారికి కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారికి కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వం ద్వారానే చేయించడం జరుగుతుందని అన్నారు. ఇంత మంచి కార్యక్ర మాన్ని చేపట్టి నందు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు మన మందరం జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, పంచాయతీ కార్యదర్శి పావని, నేరెళ్ల పీహెచ్‌సి డా.రేఖ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.ప్రియదర్శిని, ఆప్తోమెట్రిస్ట్ రాకేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లత, నేరెళ్ల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు ఆశలు, స్థానిక వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**




పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ శరత్‌బాబు పాల్గొని వారు మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాధాన్యత దాని విలువలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సభితారాణి, అధ్యాపకులు ఎ లక్ష్మణ్ కుమార్, ఎల్ కనుకయ్య, రాజేశం, శ్రీనివాస్, రాజశేఖర్, మనోహర స్వామి, ఐలయ్య, రాజమౌళి, భరణి, శోభన్, సురేష్, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ బాలికల దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని మండల ఐకెపి బిల్డింగ్‌లో గ్రామ సమైఖ్య మెంబర్స్‌కి బేటి బచావో-బేటి పడావో, నేషనల్ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళలకు భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, బాలికల చదువు, పౌష్టికాహారంపై సఖి వన్ స్టాఫ్ సెంటర్ సఖి అడ్మిన్ లక్ష్మీ అవగాహన కల్పించారు. గృహహింస, స్త్రీలపై జరిగే ఇబ్బందులపై సఖి సెంటర్‌లో అందించే సేవలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ కస్తూరి, ఎపిఎం నర్మద, సఖి అడ్మిన్ లక్ష్మి, సూపర్‌వైజర్ రమాదేవి, ఐకెపి సిసిలు, ఎడబ్ల్యూటిలు మండల సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక రంగానికి మహమూద్ అలీ చేసిన సేవలు చిరస్మరణీయం

**కథలాపూర్, ప్రభాతవార్త**



బడుగు, బలహీన కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు కార్మిక సంఘాల నేత మహబూబ్ అలీ కార్మిక రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏఐటీయూసీ అనుబంధ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు అన్నారు. మండలంలోని సిరికొండ గ్రామంలో మహబూబ్ అలీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన స్థూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడీ కార్మికులకు కూలీ ధరల పెంపు, పీఎఫ్, కరువు భత్యం, బోనస్, పెన్షన్, సంక్షేమ పథకాల సౌకర్యం కోసం అనేక ఉద్యమాలు చేసి, సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని, కార్మికుల హక్కులు సంక్షేమం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, రైతు సంఘం నేతలు కొండ రాజయ్య, చెన్నవేని దశరథం, అందె రామయ్య, కొక్కుల గంగాధర్, ఎండి.రహీం, సమీర్, రజియా, శశికళ, పద్మ, గంగు, వంశీకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా సభ్యత్వాన్ని వేగవంతం చేయండి

### - ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ ఆమోదిత ప్రైవేటు యాజమాన్యాల సంఘం సభ్యత్వాన్ని మరింత వేగవంతం చేయాలని ట్రస్మా జిల్లా శాఖ అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి అన్నారు. ఈ మేరకుచొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మా సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలు, కార్పోరేటుకు దీటుగా విద్యను అందించడం అభినందనీయమని అన్నారు. చొప్పదండి మండలంలోని అన్ని పాఠశాలల యాజమానులు సభ్యత్వం పూర్తి చేసి రాష్ట్రశాఖకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి, జిల్లా నాయకులు తిప్పర్తి శ్రీనివాస్, మండలశాఖ అధ్యక్షులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, ప్రధాన కార్యదర్శి కునమల్ల దేవానంద్, కోశాధికారి తమ్మడి కనకరాజు,కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్, మాజీ కోశాధికారి కుర్మచలం రత్నాకర్ పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. భారతీయ పౌరులమైన మేను ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య, సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడుతామని అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదని ఓటు హక్కు విలువ ప్రతి ఒక్కరు గుర్తించి దాన్ని సరైన విధంగా ఉపయోగించుకోవాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో...**

పట్టణంలోని రామకృష్ణ పీజీ, డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధమని, ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కునమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ,డైరెక్టర్ హరిప్రియఅంజయ్యగౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, అధ్యాపకులు నాగరాజు, వేణు, సాయిరాం, భూమారెడ్డి, రాజేంద్రప్రసాద్, రాజేందర్, నాగభూషణం, గణేష్, నవ్యశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### -ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు

**కోనరావుపేట,ప్రభావార్త**

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట మూలవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. బుధవారం సాయంత్రం మూలవాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ టీఎస్ 04 ఎఫ్‌డీ 8010ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. ట్రాక్టర్ యజమాని మంతెన మనోహర్,డ్రైవర్ మంతెన మహేష్‌ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

## నిర్లక్ష్యం డ్రైవింగ్‌కు యేడాదిన్నర జైలు శిక్ష

### -డ్రైవర్‌కు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమాన

**కోనరావుపేట,ప్రభాతవార్త**

నిర్లక్ష్యంగా ట్రాక్టర్ డ్రైవింగ్ చేసి ఇద్దరు ప్రాణాలను బలిగొన్న డ్రైవర్‌కు కోర్టు యేడాదిన్న జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమాన విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ సౌజన్ బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కోనరావుపేట మండల కేంద్రంలో 2014 జనవరి 12న గడిపల్లి మల్లేశం, తాటకర్ల శంకర్‌లు పనిమీద సింగరవేని కిషన్ అనే వ్యక్తి నడుపుతున్న ట్రాక్టర్ పై వెళ్లారు. కాగా కిషన్ ట్రాక్టర్‌ను అతివేగంతోపాటు నిర్లక్ష్యంగా నడపడంతో ట్రాక్టర్ బోల్తా కొట్టింది. దీంతో ట్రాలీలో ఉన్న మల్లేశం, శంకర్‌లు అక్కడికక్కడే మృతి చెందారు.మృతి చెందిన ఇద్దరి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ మాలకొండ రాయుడు డ్రైవర్ కిషన్ పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపు పబ్లిక్ ప్రాసిక్యూటరు సందీప్ వాదించగా, ప్రస్తుత ఎస్ఐ రమాకాంత్ సూచనల మేరకు, కోర్టు కానిస్టేబుల్ మోహన్‌నాయక్ పూర్తిగా ప్రాసిక్యూషన్‌కు సహకరించారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన మేజిస్ట్రేట్ డ్రైవర్ కిషన్‌కు యేడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమాన విధించినట్లు చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఓటరు నమోదు కార్యక్రమంపై అన్ని భాషలలో విడుదల చేసిన పాటను డౌన్‌లోడ్ చేసుకొని వినడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకొనేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వరలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, గిరిధర్ రవి, జూనియర్ అసిస్టెంట్ శశికుమార్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి కాంగ్రెస్ నాయకులు అడ్డురాకండి

### - విలేకరుల సమావేశంలో లబ్ధిదారుల ఆవేదన

మంథని - ప్రభాతవార్త

ఏలాంటి ఆధారంలేకుండా ఆర్థికస్థోమత లేక రోడ్లపైన బతుకున్న తమకు మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తే అనర్హులకు ఇచ్చారంటూ తమకు ఇండ్లు రాకుండా కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవటం సరికాదని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోచమ్మవాడలోని డబుల్‌బెడ్‌రూం ఇండ్లను మంత్రి కొప్పు ౢల ఈశ్వర్ ప్రారంభించగా లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆనర్హులకు ఇండ్ల కేటాయించారని కాంగ్రెస్



నాయకులు ఆర్డీవోకు, కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చి ఇండ్ల పంపిణీని నిలివేశారని వారు పేర్కొన్నారు. తాము గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశామని అదేవిధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పుట్ట మధుకు ఓట్లు వేసి గెలిపించుకున్నామని తమ పరిస్థితిని చూసిన పుట్ట మధు తమకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో లబ్ధిదారులుగా చేర్చారని వారు పేర్కొన్నారు. లబ్ధిదారుల్లో ఎంతో మంది వికలాంగులు, ఏలాంటి ఆధారంలేని నిరుపేదలు ఉన్నారని ఇలాంటి వారు కాంగ్రెస్ పార్టీకి ఆనర్హులుగా కనిపిస్తున్నారా అంటు వారు ప్రశ్నించారు. లబ్ధిదారుల్లో ఆనర్హులు ఉంటే చూపించాలి కాని అర్హులను ఇబ్బం దులు పెట్టడం సరికాదన్నారు. తాము ఎనిమిది సంవత్స రాలుగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లకోసం ఎదురుచూస్తుంటే కాంగ్రెస్ నాయకులు తమకు నిరాశ మిగుల్చుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీకి అడ్డురావద్దని వారు కోరారు.

## సింగరేణి ఆర్జీ 1లో ఉత్తమ కార్మికులు వీరే

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి బుధవారం ప్రకటించింది. జిడికె 1, 3వ గనికి చెందిన సపోర్ట్‌మెన్ గండ్ర మధును, ఎలక్ట్రీషియన్ ఎదులాపురం మధుబాబును, జిడికె 2, 2ఎకు చెందిన ఫిట్టర్ శ్రీపల్లి క్రిష్ణమాచారి, సపోర్ట్‌మెన్ మీసా శంకరయ్య, జిడికె 11వ గనికి చెందిన జనరల్ మజ్దూర్ దాసరి రాయమల్లు, ట్రామర్ వీణిశెట్టి వీరయ్య, ఇపి ఆపరేటర్ బద్రి శంకరయ్య, జిడికె 2, 2ఎ అండ్ 5 కంటిన్యూస్ మైనర్‌లో పని చేస్తున్న ఇపి హెల్పర్, గ్రీసర్ మట్ట రాంరెడ్డిని ఎంపిక చేసినట్లు వివరించారు. అదేవిధంగా బెస్ట్ సింగరేణియన్‌గా జిడికె 2, 2ఎ అండ్ 5 కంటిన్యూస్ మైనర్‌లో పని చేస్తున్న అడ్డగట్ల గోపిని, బెస్ట్ ఆఫీసర్‌గా సింగరేణి ఆర్జీ 1 సీనియర్ సెక్యూరిటీ అధికారి మందల వీరారెడ్డిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరిని నేడు జరుగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సన్మానిస్తారు.

## రైతు భీమా చెక్కు అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామనికి చెందిన బూరం గంగపోచాలు అనే రైతు ఇటీవల మృతి చెందాడు.కాగా మృతుడు గంగపోచాలుకు మంజూరైనా రూ.5లక్షల రైతు భీమా చెక్కును కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే అదే గ్రామనికి చెందిన నక్క బొడ్డయ్య అనే రైతు చేపల చెరువు ఏర్పాటు చేశాడు. కాగా దురదృష్టవశాత్తు చేపలు చనిపోవడంతో సూమారు రూ.5లక్షల నష్టం వాటిల్లిందిని. విషయం తెలియాగానే భాధితుడు బొడ్డయ్యను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పరామర్శించి, సహాయం అందిస్తాని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంట్రావ్,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచ్ వనతుపుల అంజయ్య,ఉపసర్పంచ్ సంకే రాకేష్,నాయకులు గడికొప్పుల గోపాల్,సురేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్,సంగెం గ్రామ పంచాయతి అవరణలలో ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కుపైనా, ప్రజాస్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు గుగ్గిళ్ళ తుక్కారం గౌడ్,చెప్యాల నర్సయ్య,ఉపసర్పంచ్ రాజం, ఎంపీటీసీ ప్రియంక,అంగన్‌వాడి టీచర్లు,వార్డుసభ్యులు,ఆశవర్కులు, పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నేడు స్థానిక జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని జిఎం కల్వల నారాయణ తెలిపారు. బుధవారం ఏర్పాట్లపై ఆయన అధికారులతో కలిసి జవహార్ లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఆయన వెంట అధికారులు లక్ష్మినారాయణ, నవీన్, వసంత్ కుమార్, సలీం, సారంగపాణి, శ్రావణి, పెద్దపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఏసీడీ చార్జీల వసూలు నిలిపివేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త




పట్టణ, గ్రామీణ గృహ విద్యుత్ వినియోగదారులపై వేసి విద్యుత్ ఏసీడీ చార్జీల వసూలు నిలిపివేయాలని బీజేపీ నాయకులు సురభి నవీన్ అన్నారు. ఏసీడీ చార్జీల ఆపాలని కోరుతూ స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ కూడా గృహ విద్యుత్ వినియోగదారులపై ఏసీడీ చార్జీలు వేయలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ రెగ్యూలేటరీ అథారిటీ నిర్ణయం మేరకు అన్ని గ్రామీణ, పట్టణ ప్రజలపై ఆర్థిక భారాన్నీ మోపడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, డిస్కంల నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, కౌన్సిలర్స్ మొలుమూరి అలేఖ్యరాజమురళి, దాసరి సునీతరాజశేఖర్, ఎంపీటీసీ బోగ వందనగంగాధర్, నాయకులు పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్, పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమలవాసు, సుధవేని మహేష్‌గౌడ్, ముద్దం సత్యంగౌడ్, కొమ్ముల రాజ్‌గోపాల్, ఆకుల రంజిత్, నవీన్, అవినాష్, మాసం ప్రసాద్, పోతుగంటి వేణుగోపాల్ , చాంద్‌పాషా, రాజేందర్, వినయ్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన సునిల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రెస్ నూతన కార్యవర్గాన్ని బుధవారం బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి సన్మానించారు. ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు అంకరి కుమార్, ఉపాధ్యక్షుడు మహావాది సతీష్, ప్రధానకార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయకార్యదర్శి బర్ల సంపత్, కోశాధికారి తగరం రాజును ఆయన శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలేకరుల పాత్ర చాలాగొప్పదని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాసమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జీలు చిలువేరి సతీష్, నాంపల్లి రమేశ్, ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, రేపాక శంకర్, పోతరవేన క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు విరాళం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలకు పూర్వవిద్యార్ధులు బ్యాచ్ (1991-92) గురువారం రూ.20వేల విలువగల మ్యూజిక్ సెట్ బ్యాక్స్‌ను విరాళంగా ప్రధానోపాధ్యాయులు టి.అంజయ్య చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు మరింత సహాయం అందిస్తామని,విద్యార్ధులు క్రమశిక్షణతో చదువుకొని ఉద్యోగావకాశాలకు పోటీ పడాలని విద్యార్ధులకు సూచించారు. వారి దాతృత్వానికి ప్రధానోపాధ్యాయులు టి.అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాంమోహన్, అనిత, మునిందర్, నాగరాజు, సంజీవరెడ్డి, బొమ్మ సురేష్,పూర్వ విద్యార్ధులు సంజీవరెడ్డి,సత్తయ్య,పాదం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## జోగిన్‌పల్లిలోశ్రీవారి బ్రహోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో గల శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవల్లో భాగంగా శ్రీవారి బ్రహోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు,అర్చన,అభిషేకలు చేశారు.శ్రీవారి బ్రహోత్సవ వేడుకలకు హాజరైనా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీపీ తోట నారాయణ,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంట్రావ్,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,సర్పంచ్ దుంపల నర్సురాజయ్య, అర్చకులు, వార్డుసభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** డివిజన్ కే ంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో జాతీయ ఓటర్ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ నడిమెట్ల సత్య నారాయణ ఆధ్వర్యంలో సీనియర్ ఓటర్లు పలువురిని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు తహసీల్దార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్‌కు ఓటు హక్కు ప్రథమమని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును పొందాలని, 18సం.లు నిండిన వారు ఓటరు ఐడిని అంగన్‌వాడీ కే ంద్రాలలో, ఆర్డీల వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరు దేశ భవిష్యత్ కోసం రాబోయే తరాలకు అభివృద్ధి కోసం మనం



ఎన్నుకునే నిజాయితీ నాయకులపై ఉంటుందని అందుకే నిజాయితీగా ఓటు వేసి నిజాయితీ గల నాయకులను స్వచ్ఛందంగా తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. యువత ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్‌కు పునాది కావాలని కోరారు.

**మెట్‌పల్లి మండలంలో...**

మండలంలోని ఆత్మనగర్, జగ్గాసాగర్ గ్రామాలలో ఓటర్ దినోత్సవంను పురస్కరించుకుని గ్రామ పంచాయితీల వద్ద ఓటు హక్కు ఆవశ్యకతపై ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్‌లు బుధవారం అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సుగుణ రాజేష్, శ్రీనివాస్, ఎంపిటిసి బోగ వందన గంగాధర్, ఉపసర్పంచ్ విజయ్, కార్యదర్శి నిజాముద్దీన్, ఉపాధ్యాయులు సతీష్, నాయకులు బండ రాజేందర్, భూమయ్య, హన్మండ్లు, అంగన్‌వాడీలు సుజాత, నాగమణి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలి

**- ఆర్డీవో వీరబ్రహ్మాచారి**

**మంథని - ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని మంథని ఆర్డీవో వీర బ్రహ్మ చారి అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరికి ఆయుధం లాంటిదని దీనిని అమ్ముకో వద్దని నిజాయితీగా ఓటు వేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులను ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. నేటి యువత తమ ఓటును ఎక్కడున్న తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఓటరు దినోత్సవంపైన నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అదేవిధంగా సీనియర్ ఓటర్లను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ, తాహసీల్దార్ బండి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్లను ప్రారంభించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో సుమారు 25వేల విలువైన హైమాస్ లైట్లను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్‌రెడ్డి



ప్రారంభించారు. కాగా ఇటీవల వడ్డెర సంఘం, వి కింగ్స్ యూత్ సభ్యులు తమ కాలనీలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిని కోరగా తన స్వంత నిధులు రూ.25వేలతో హైమాస్ లైట్లను తెప్పించగా వాటిని పోల్‌తో సహా నిర్మించి గద్దె నిర్మాణం చేపట్టారు. అనంతరం సంఘ సభ్యులు, యూత్ సభ్యులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు శ్రీనివాస్, మామిడి మంజుల, మల్లేష్, గంగారెడ్డి, అబ్బూరి నవీన్‌గౌడ్, గోపిడి శ్రీను, బద్దం సోమరెడ్డి, శరత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు విరాళం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలకు పూర్వవిద్యార్థులు బ్యాచ్ (1991-92) బుధవారం రూ.20వేల విలువగల మ్యూజిక్ సెట్ బ్యాక్స్‌ను విరాళంగా ప్రధానోపాధ్యాయులు టి.అంజయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు మరింత సహాయం అందిస్తామని, ఉద్యోగావకాశాలకు పోటీ పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాంమోహన్,అనిత ,మునిందర్, నాగరాజు, సంజీవరెడ్డి,బొమ్మ సురేష్,పూర్వ విద్యార్థులు సంజీవరెడ్డి,సత్తయ్య,పాదం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి బుధవారం ఫ్రెషర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి ఆర్డీఓ వినోద్‌కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకుని దానికి అనుగుణంగా ప్రయత్నాలు ముమ్మరం చేసుకోవాలని కోరారు. అనంతరం కోరుట్ల కళాశాల ప్రిన్సిపాల్ వాసవి మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లవేళలా పాజిటివ్ దృక్పథంను కల్గి ఉండాలని అప్పుడే విజయం దిశగా కొనసాగులుగూతామన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాల విశిష్టత గురించి వివరించి విద్యార్థులు ఉన్నత భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. కాగా ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధికారి రాజేందర్ విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు మనోజ్‌కుమార్, మధుబాబు, అంజయ్య, గణేష్, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంట కాండం తొలిచుపురుగుపై అవగాహన సదస్సు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని రేగుంట గ్రామంలో గ్రామపంచాయితీలో వరి పంట కాండం తొలిచుపురుగుపై వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయాధికారులు మాట్లాడుతూ వరిలో కాండం తొలిపురుగు నష్టం గుర్తించినట్లు తెలిపారు. కాండం తొలిపురుగు, ఉల్లికోడు నివారణకు ఎకరానికి కార్బొఫ్యూరాన్ 3జి 8కిలోలు, సుడిదోమ, పచ్చదోమ నివారణకు ఎసిఫేట్ 300గ్రా.లు, ఆకు ముడత నివారణకు కార్డ్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 400గ్రా. 200లీటర్ల నీటికి కలిపి వాడటం ద్వారా నియంత్రిచ్చవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు రమేష్, గజానంద్, రేగుంట ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్యోదయలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** గణతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని శ్రీ సూర్యోదయ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా విద్యార్థుల ఆటపాటలు వీక్షకులను అలరించాయి. అలాగే పాఠశాల ఆవరణను జాతీయ జెండాలతో, రంగు రంగుల అలంకరణలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్ని కులాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



అన్ని కులాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయమని అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం పట్టణంలోని 6వ, 22వ వార్డు రేగుంటలో నక్క, పిట్టల కులాస్తులకు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కుల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా నక్కల, పిట్టల కులాస్తులకు కుల ధృవీకరణ పత్రం ఇవ్వలేదని, సిఎం కెసిఆర్ వీరిని ఎస్టి కులంలో చేర్చి అండగా నిలిచారని తెలిపారు. అన్ని కులాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఒక్క సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యం కోసం ఎల్ఓసి అందజేత

**మంథని - ప్రభాతవార్త**



మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడకు చెందిన గణపతి ప్రదీప్‌కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా అతనికి వైద్యసేవలకు కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసి రూ.1లక్షరూపాయలను బుధవారం జడ్పీచైర్మన్ పుట్ట మధు సహాయకుడు ఆసు పత్రిలో అందించాడు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గణపతి ప్రదీప్ వైద్యసహాయం కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మధును సహాయం కోరగా ఎల్ఓసిని మంజూరు చేయించాడు.

## సహాయ ట్రస్టు ఆధ్వర్యంలో అనాదలకు ఆహారప్యాకెట్ల పంపిణీ

**మంథని - ప్రభాతవార్త**



సహాయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో బుధవారం అనా దలకు ఆహారప్యాకెట్లను అంది ంచారు. మంథని పట్టణానికి చెందిన రాపర్తి సంతోష్ మను మడు రుషీల్ మెదటి పుట్టిన రోజును పురస్క రించుకుని పలు వురు అనాదలకుచ కార్మికులకు ఆహార ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో గౌతమేశ్వర దేవాలయం చైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్, ట్రస్టు చైర్మన్ వెంకటేశ్, కోశాధికారి కొమురోజు సురేశ్, సభ్యులు మాచిడి వీరశంకర్‌గౌడ్, రాపర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# అన్నదాతకు అండ సీఎం కేసీఆర్

## ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని అన్నదాతలకు సీఎం కేసీఆర్ కొండంత అండగా నిలిచారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన రైతుకుటుంబాలను సాయంత్రం ఎమ్మెల్యే రసమయి పరామర్శించి తన సానుభూతి తెలిపారు. దాసరి శ్రీనివాస్, నల్ల ప్రభాకర్‌రెడ్డి రైతు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్యే రసమయి స్వయంగా మృతుల కుటుంబాల ఇళ్లకు వెళ్లి రైతుబీమా పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.5లక్షల చొప్పున మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. భీమ పత్రాన్ని అందజేసిన బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మృతుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, కదారి ప్రభాకర్, బొల్లం శ్రీనివాస్, శాతరాజు యాదగిరి, నల్లగొండ తిరుపతిగౌడ్, రేణుక, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రావుపేటలో ముగ్గుల పోటీలు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు సర్పంచ్ మంతెన సంతోష్ తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ అవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ముందస్తులో భాగంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి పల్లం మహేశ్వరి,ద్వితీయ బహుమతి పల్లి సమత, తృతీయ బహుమతి పారిపెల్లి అనూషలు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మంజుల,ఉప సర్పంచ్ మ్యాకల భూమయ్య, వార్డు సభ్యులు సుజాత,దయాకర్, మహేశ్వరి, దేవయ్య, రాజేశ్వరి, మల్లేశం,రమేష్, సత్తవ్వ, మల్లయ్య, వెంకటి, స్థానికులు ఉన్నారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం నిరూపించాలి

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన నిధుల దుర్వినియోగంను నిరూపించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్యాలయం అవరణలో జరిగిన సమావేశంలో నిధుల దుర్వినియోగం అయినట్లు ఫిర్యాదు చేసిన రత్నాకర్‌ను పిలిచి, గ్రామస్తులు అడిగారు. పంచాయతీ నిధులు ఎన్ని లక్షలు దుర్వినియోగం అయినాయి నిరూపించాలని పట్టుబట్టారు. పంచాయతీలో జరిగే ప్రతి అభివృద్ధి పని పాలకవర్గం తీర్మాణంతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పంచాయతీ అవరణలో గ్రామ సభ పెట్టి తీర్మాణం చేసిన తర్వాతే పనులు చేస్తామని పాలకవర్గం తెలిపారు. నిధుల దుర్వినియోగంను నిరూపించాలని ఫిర్యాదు దారుని నిలదీయడంతో అక్కడి వెళ్లినట్లు పాలకవర్గం తెలిపింది.వ్యక్తిగత కారణాల వల్ల తప్పుడు ఆరోపణలు చేయవద్దని పాలకవర్గం సూచించింది.

## సర్పంచ్ వంశీధర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని కొండపల్కల సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల మృతిచెందారు. వారి కుటుంబాన్ని బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సర్పంచ్ వంశీధర్‌రెడ్డిని వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, మండల టీఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, దేవ సతీష్‌రెడ్డి, గ్రామరైతుబంధు కన్వీనర్ కదారి ప్రభాకర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కడప శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, బీఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు బొంగోని రేణుక, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు దాసరి రాజకుమార్, దాసరి శ్రీనివాస్, మింగని శ్రీనివాస్, హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ విలేజ్‌గా వన్నారం గ్రామం

### సర్పంచ్ కవితను అభినందించిన కలెక్టర్

మానకొండూర్, ప్రభాతవార్త :



గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా అభివృద్ధికి కృషి చేసిన వన్నారం గ్రామసర్పంచ్ పోలాడి కవితవంశీధర్‌రావును జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జిల్లా కోర్టు జడ్జీ పి.ప్రతిమ బుధవారం అభినందించారు. మానకొండూర్ మండలంలోని వన్నారం గ్రామాన్ని పచ్చదనం, పారిశుధ్యపరంగా, ఉపాధిహామీ పథకంలో విరివిగా కూలీలకు పని దినాలు కల్పించి అనేక అభివృద్ధి పనులు చేపట్టిన గ్రామంగా, జిల్లాలోనే అగ్రగామిగా వన్నారం గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా గుర్తింపు పొందుతుకు అవార్డ్నిశలు పాటు పడినందుకుగాను సర్పంచ్ కవితవంశీధర్‌రావును కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, జిల్లా కోర్టు జడ్జీ పి.ప్రతిమ కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ఆహ్వానించి అభినందించి శాలువా కప్పి సన్మానించారు. తమ గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా గుర్తింపు పొందుటకు అహర్నిశలు కృషి చేసిన గ్రామసర్పంచ్ పోలాడి కవితకు ఇదే గ్రామానికి చెందిన రైతు సంఘాల నాయకుడు ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు పలువురు మండల ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## కంటివెలుగు కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్యాధికారి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంతో బాటు చిన్న ముల్కనూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కంటి వెలుగు కేంద్రాలను కరీంనగర్ జిల్లా వైద్యాధికారి డా: జువేరియా మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో జరుగుతున్న కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ ప్రక్రియతో బాటు ఓపీ సేవల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి అందుబాటులో ఉన్న కంటి అద్దాలు ఇవ్వాలని లేనివారికి ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా: ధర్మనాయక్, మెడికల్ ఆఫీసర్లు డా: ప్రత్యూష, ఆప్తాల్మిక్ అధికారి తిప్పారపు శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు రెండు గ్రామాల్లో కలిపి సుమారుగా 500 మందికి కంటి అద్దాలు ఇచ్చినట్లు తెలిసింది.

# లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

## 70 మందికి కళ్యాణలక్ష్మి, 41 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

చిగురుమామిడి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అనువైన సంక్షేమ పథకాలు అందిస్తూ, దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేని ప్రజామోదిత పథకాలను కొనసాగిస్తున్న ఏకైక తెలంగాణ రాష్ట్రంగా గుర్తింపు తీసుకరావడమే బీఆర్ఎస్ పార్టీ యొక్క లక్ష్యం అని హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని, ఎన్ని అడ్డంకులు వచ్చినా సంక్షేమ పథకాలను ఆపే ప్రసక్తే లేదని అన్నారు. అనంతరం మండలంలోని 70 మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు, 41 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## బదిలీలు, ప్రమోషన్లలో అన్ని ఖాళీలు చూపాలి: తపస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లాలో జరవబోయే బదిలీలు, ప్రమోషన్లలో అన్ని ఖాళీ పోస్టులు చూపించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ కోరింది.ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్ జాయింట్ డైరెక్టర్ జగిత్యాల జిల్లా బదిలీలు ప్రమోషన్ల పరిశీలకులు పి.రాజీవ్‌కు వినతిపత్రం సమర్పించారు. సీనియారిటీ లిస్టులు పారదర్శకంగా ప్రకటించాలని మెరిట్ కమ్ రోస్టర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరారు. అభ్యర్దుల వివిధ వినతులు స్వీకరించాకే ఫైనల్ లిస్టులో ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు,జిల్లా కార్యదర్శి జొన్నల పూర్ణచందర్ పాల్గొన్నారు.



# భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించాలి

**- దేవాదాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన విహెచ్‌పి నాయకులు**

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్‌కు విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్‌రావు, బిజెపి నాయకులు శేఖర్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 100 కోట్ల పైబడిన ఆదాయం



ఉన్న ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులకు మౌళిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, బేబీ ఫీడింగ్ రూమ్స్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. వృద్ధులకు, చంటి బిడ్డల తల్లులకు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని క్యూలైన్‌లో తాగునీటితో పాటు పాలు, మజ్జిగ అందించాలన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా స్వామి వారి దర్శనభాగ్యం కల్పించాలని కోరారు. అలాగే అనుబంధ ఆలయాలైన నాంపల్లి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, బద్దిపోచమ్మ ఆలయాలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.




## సరస్వతి ఆలయంలో నందిని విద్యార్థుల పూజలు

*చొప్పదండి ప్రభాతవార్త:*



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కరీంనగర్‌లోని నందిని కాన్వెంట్ ఇంగ్లీష్‌మీడియం విద్యార్థులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు పాల్గొని అమ్మవారికి అభిషేకం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ వర్గంతో విద్యార్థులతో కలిసి అభిషేకం చేసి విద్యార్థులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో స్వయంభుగా వెలసిన జ్ఞాన సరస్వతి ఆలయం ఎంతో ప్రసిద్ధికెక్కిందని విద్యార్థులు అందరిని ఈ ఆలయంలోనికి తీసుకుని వచ్చి సరస్వతి పూజలు చేయించాలని అన్నారు. ట్రస్మా సభ్యులు ఆలయ నిర్మాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమారులువిద్యార్థులకు ప్రత్యేక పూజలను చేసి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా శాఖ అధ్యక్షులు కోరెం సంజీవరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, నాయకులు సంబోజి శేఖర్, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కునమల్ల దేవానంద్, నాగోతు వినోద్‌కుమార్, తమ్మిడి కనకరాజు, కుర్మచలం రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*రామడుగు ప్రభాతవార్త:*



నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్లు ఆకు కూరలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సర్పంచ్ పంజాల ప్రమీల కోరారు. బుధవారం మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో గ్రామానికి చెందిన 9 మంది గర్భిణీ స్త్రీలకు సీమంత వేడుకలు చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలను నాలుగు అంగన్‌వి సెంటర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే తల్లులు ముర్రుపాలు పట్టించాలని బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడి సెంటర్ల నిర్వాహకులు వసుమతి, అంజలి, లలిత, సరోజన ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వినతి

*పెద్దపల్లి, ప్రభాతవార్త:*



పెద్దపల్లి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్ బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. మున్సిపల్‌లో పలు స్థాయిలలో ఖాళీలను వెంటనే పూర్తి చేసి, పెద్దపల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ వినతి ద్వారా కోరారు.

## జాతీయ ఓటరు దినోత్సవాన్ని మరిచిన అధికారులు, ప్రజాప్రతినిధులు

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో ఓటు నమోదుపై అవగాహన కల్పించి ర్యాలీలు, సదస్సులు ఏర్పాటు చేయవలసిన అధికారులు, ప్రజాప్రతినిధులు మండలంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా తనకునచ్చిన వ్యక్తిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకునే స్వేచ్ఛను కల్పించిన ఓటుపై జాతీయస్థాయిలో ఓటర్ దినోత్సవాన్ని ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను, యువతను చైతన్యం చేయవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడంపై అధికారులకు జాతీయ ఓటర్ దినోత్సవంపై ఎంత నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుందని వాదనలు వినవస్తున్నాయి. ఈ విషయమై తహసీల్దార్‌ను వివరణ కోరడానికి ప్రయత్నం చేయగా సెల్ అందుబాటులోకి రాలేదు.

## రామగిరిలో ఓటరు ప్రతిజ్ఞ

*రామగిరి, జనవరి25, ప్రభాతవార్త*



జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించు కొని రామగిరి మండలంలోని వాణి సెంకడరీ పాఠశాల ఆవరణలో ఓటరు ప్రతిజ్ఞను తాహాశీల్దార్ చల్లా రాంమోహన్ వినిపించారు. వివరాల్లోకి వెళ్ళితే బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన పాటపై ముందుగా ఎంపిపి ఆరేళ్లి దేవక్కతో పాటు తాహాశీల్దార్ రాంమోహన్ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించి అవగహనను కల్పించారు. అనం తరం ఓటరు ప్రతిజ్ఞను చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ, తాహాశీల్దార్ కార్యయల సిబ్బంది, అఏ విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖయ్యాం, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

**ఓటుపై గ్రామాల్లో అవగహనలు..**

మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యలయాల్లో బుధవారం తాహాశీల్దార్ రాంమోహన్ సూచనల మేరకు పంచాయితీ కార్యలయం ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన పాట ఆయా సర్పంచులు వినిపించి ఓటరు ప్రతిజ్ఞను చేయించిన వారు ఓటుపై అవగహనను కల్పించారు. మండలంలోని వివిధ గ్రామ పంచయితీల్లో జరిగిన ఈకార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం విత

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన రాజేశ్వరి మృతి చెందగా, కాచాపురం గ్రామానికి చెందిన తోటపల్లి రవి ఇటీవల అనారోగ్యానికి గురికాగా. నిరుపేద కుటుంబాలు కావడంతో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి బొద్దుల లక్ష్మణ్‌కు తెలుపగా వెంటనే స్పందించి ఇరువురి కుటుంబాలకు చేరి 50 కిలోల బియ్యన్ని అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి చాతల్లా కాంతయ్య,ఉపసర్పంచి గండు మల్లారెడ్డి,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జెట్టి సతీష్,ఎలిగేడు కేసీఆర్‌సేవాదళం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,కొండ రాములు,ప్రశాంత్,సతీష్ లు పాల్గొన్నారు.

## ఇనుము విక్రయానికి వేలం

*ఓదెల,ప్రభాతవార్త :*

ఓదెల మండలం గ్రామపంచాయతీ పరిధిలో గల ఓహెచ్ఎస్ఆర్ 200కె వాటర్ ట్యాంక్ జిల్లా పంచాయతీ అధికారి,ఎస్.సి,నెంబర్ ఎ2/606/2022-పిటిఎస్ 02.07.2022 ద్వారా కూల్చనైది.ఇట్టి ట్యాంక్ సంబంధించి ఇనుము కు తేది 01.02.2023 రోజున బహిరంగ వేలము వేయబడును.ఆసక్తిగలవారు వేలము రోజు వచ్చి వేలములో పాల్గొనాలని అన్నారు.ఆ వేలముకు వచ్చిన వారికి ఇనుము మొత్తము డబ్బులు చెల్లించిన తదుపరి ఇవ్వబడునన్నారు.ఇట్టి వేలము ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా రద్దు చేసే అధికారము గ్రామపంచాయితీకి గలదు అన్నారు.

## సెంటీనరీకాలనీలో దొంగల బెడద?

*రామగిరి, జనవరి25, ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో దొంగల బెడదతో కాలనీ వాసులు బెంబేలెత్తుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి కార్మికులు నివసించే క్వార్టర్లలో గత కొద్దిరోజులుగా తాళంవేసిఉన్న క్వార్టర్లో దొంగలు బెడద ఎక్కువైతుంది. దీంతో కార్మికులు ఇంటికి తాళంవేసి వరసగా రెండు మూడురోజులు ప్రయాణం చేయలేక విరమించుకుంటున్నారు. గత నెలరోజుల క్రితం సెంటీనరీకాలనీ సి2 తాళం వేసిఉన్న క్వార్టర్లో దొంగలు చోరికి పాల్పడ్డారని కార్మికుల్లోంచి వినిపిస్తోంది. అయితే క్వార్టర్లో ఏలాంటి వస్తువులు దొంగలించకపోవడంతో ఫిర్యాదు చేయలేదని తెలిసింది. అదే విధంగా మంగళవారం రాత్రి కూడా సెంటీనరీకాలనీ సి2 106, క్వార్టర్లో దొంగలు కొంత 15గ్రాముల బంగారంను దొంగలించారని తెలిసింది. ఈక్రమంలో రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఏస్సై కటికే రవిప్రసాద్ తెలిపారు. అదే విధంగా టీ2 197 క్వార్టర్లో కూడా బైకు మిస్సింగ్ అయినట్లు గుసగుసలు వినిపింస్తున్నాయి. ఏది ఏమైనా రామగిరి పోలీసులు దొంగలను పట్టుకోవడంకు దర్యాప్తును వేగంగా కొనసాగింస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి ఎంపీపీ రమాదేవి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్, వికలాంగులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తారబోయిన నర్సింగయాదవ్,వైస్ఎంపీపీ మొగురం రమేష్,ఎంపీడీవో వేణుగోపాల్‌రావు,డిప్యూటీ తహసీల్దార్ అబూకర్లు పాల్గొన్నారు.

# పట్టణంలో తిరంగా ర్యాలీ





**కోరుట్ల, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా 300మీటర్ల జాతీయ జెండాతో స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు తిరంగా ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ విభాగ సహ కార్యవాహ్ గోన భూమయ్య మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటాక్ నుండి కటక్ వరకు విద్యార్థులలో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ దేశ వ్యాప్తంగా విద్యార్థి పరిషత్ పని చేస్తుందని, విద్యార్థుల్లో ఐకమత్యాన్ని జాతీయ భావాలను పెంపొందించడంలో విద్యార్థి పరిషత్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విస్తరక్ నల్ల నవీన , కమిటీ మెంబర్ రపాక సాయికుమార్, నగర కార్యదర్శి మాడవేని సునీల్, పవన్, సంజీవ్, రాహుల్, సాయిచందు, మహదేవ్, తరుణ్, ప్రణయ్, ఆదిత్య, వినయ్, సూరజ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



**ఓదెల,ప్రభాతవార్త:** ఓదెల మండలంలోని 13వ జాతీయ ఓటరు దినోత్సవమును పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంతోపాటు ఓదెల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కే రమేష్ పాల్గొని ఓటర్లతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ స్వేచ్ఛతో ఓటు హక్కు అందరూ వినియోగించుకోవాలని ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు హక్కు లేని వారు నేడే మీ ఓటును నమోదు చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి,ఎంపీడీవో జి.సత్తయ్య, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్,ఆర్ఐ రాజేందర్,ఉపసర్పంచ్ తీర్థాల కుమార్,వార్డ్ సభ్యులు అల్లం సతీష్,అధికారులు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది ,ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో ఈటెల గెలిస్తే నేను ముక్కు నేలకు రాస్తా

- వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది నేనే.. గెలిచేది నేనే - నియోజక వర్గానికి ఈటెల అభివృద్ధి నిరోధకుడు
- బిజెపి తరుపున నియోజక వర్గానికి తట్టెడు మట్టి కూడా తేలేని అసమర్థపు ఎమ్మెల్యే ఈటెల
- తన గ్రామాన్నే తానే అభివృద్ధి చేసుకోలేని అసమర్థుడు
- ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గెలిస్తే నేను ముక్కు నేలకు రాస్తానని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంపిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఈటెల రాజేందర్ పై నిప్పులు చెరిగారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసేది నేనే.. గెలిచేది నేనే అని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి భరోసా వ్యక్తం చేశారు. జమ్మికుంట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి ఈ నెల 31వ తారీఖున బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఐటీ పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యే భారీ బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన ఫైళ్లను గవర్నర్ ఆమోదించకుండా ఉండటం ఏ రాజ్యాంగంలో వ్రాసి ఉందని ఈటెల రాజేందర్ను ప్రశ్నించారు. గవర్నర్ ఒక్క ఫైల్ కూడా కదలనివ్వడం లేదని మండిపడ్డారు. 2018 ఎన్నికలలో తనపై గెలువలేనని గుర్తించిన ఈటెల రాజేందర్ కెసిఆర్ దగ్గరకు వెళ్లి కాళ్లు మొక్కి మరి జమ్మికుంటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసుకొని వంద కోట్ల రూపాయల పెట్టుబడితో ఎన్నికల్లో గెలిచాడని , ఇప్పుడు హుజురాబాద్ నియోజక వర్గంలో ఈటెలను నమ్మే స్థాయిలో ప్రజలు లేరని గుర్తించి గజ్వేల్ లో పోటీ చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్నాడనిచ, 30లక్షల కంటే ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టకూడదని, ఎలక్షన్ కమీషన్ చెప్పుతున్న కూడా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను దిక్కరిస్తూ 100 కోట్ల ఖర్చుతో ఎన్నికల్లో గెలిచిన ఈటెలపై క్రిమినల్ కేసులు పెట్టాలని, 100 కోట్ల ఖర్చు పెట్టానని ఈటలే స్వయంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన రాజకీయాల సమావేశంలో ఒప్పుకోవడంతో అసలు నిజం బయటపడిందని ఘాటుగా దుయ్యబట్టారు. బిజెపి పార్టీ నుంచి ఈటెల గెలుపొందిన నాటి నుంచి నేటి వరకు హుజూరాబాద్ నియోజక వర్గంలో తట్టెడు మట్టి కూడా తీయలేదు సరి కదా తన సొంత గ్రామమైన కమలాపూర్ లో ఇప్పటి వరకు ప్రయాణ ప్రాంగణం లేకపోవడం ఈటెల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సొంత గ్రామాన్ని అభివృద్ధి చేసుకోలేని ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రజలు ఆలోచించాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈటెల రాజేందర్ పై విజయం సాధించడం తథ్యం అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, స్థానిక జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఎంపిపి దొడ్డె మమతా ప్రసాద్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు మమత, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు వెంకట రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌కు పోతున్న రాజ్‌ఠాకూర్‌ను అడ్డుకున్న పోలీసులు

- కార్మికుల భైఠాయింపు - కాంగ్రెస్ నేతల నిరసన



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంకు బుధవారం ఉదయం వెళ్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు రాజ్‌ఠాకూర్ మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఒక దశలో లోపలికి అనుమతించేది లేదని అంటున్న పోలీసులపై కాంగ్రెస్ పార్టీ నేతలు విరుచుకుపడ్డారు. ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో జరుగుతున్న కార్మికుల శ్రమదోపిడీ, ఉద్యోగాల కుంభ కోణం తదితర అంశాలపై ఆరా తీసేందుకు వెళ్తున్న రాజ్‌ఠాకూర్‌ను అడ్డుకోవడానికి కారణం ఏమిటనీ వారు పోలీసులను ప్రశ్నించారు. గేట్ ముందు పోలీసులు అడ్డుకోవడంతో కార్మికులు కూడా నిలబడిపోయారు. కాసేపటి తరువాత రాజ్‌ఠాకూర్‌ను వదిలి పెట్టడంతో సమస్య సద్దుమణిగినట్లయ్యింది. కార్మికుల కష్టాలు పరిష్కరించని ఎమ్మెల్యే ప్రతిపక్షం నేతలను కూడా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంత కార్మికుని బిడ్డగా కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు పోతున్న మక్కాన్‌సింగ్‌ను ఎమ్మెల్యే పోలీసులతో అడ్డగించడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో బాధ పడుతున్న కార్మికుల వద్దకు వెళ్తున్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులను అనుమతించకపోవడాని న్ని తీవ్రంగా ఖండించారు. ఇదంతా ఎమ్మెల్యే కనుసైగల్లో నడుస్తుందని వారు ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ఆర్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం వెంటనే జీతాలు చెల్లించాలి, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. త్వరలో ఎమ్మెల్యే బాగోతం బయట పడుతామని వారు హెచ్చరించారు.

## గణతంత్ర దినోత్స వేడుకలను ఘనంగా చేపడుతాం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** నేడు యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా చేపడుతామని ఏరియా జిఎం ఎ.మనోహర్ అన్నారు. ఈ మేరకుబుధవారం ఆయన అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఆయన వెంట ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.


## వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీలోని డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆయన వెంట ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఆయన బుధవారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు అనే స్థితి నుంచి నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రభుత్వం దవఖానాలను ఏర్పాటు చేసి దేశంలోనే తెలంగాణ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఆయన వెంట ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్లు దాసరి చంద్రారెడ్డి, మాది రెడ్డి నర్సింహ రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు కొయ్యడ విక్రం, సర్పంచ్ ఆడేపు వెంకటేష్, ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమురయ్య, తాడిశెట్టి శ్రీకాంత్, గాండ్ల సతీష్, సదయ్య, రమేష్, మల్లయ్య, శ్రీనివాస్, కుంట మల్లయ్య తదితరులున్నారు.



# లిఫ్ట్ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేయండి

- నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌కు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వినతి



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని వివిధ లిఫ్ట్ఇరిగేషన్ పథకాలు నిధులులేక మరమ్మతులు జరుగక పనిచేయటం లేదని వాటిని వెంటనే మరమ్మత్తులు చేయించి రైతులకు ఉపయోగపడేవిధంగా అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వినతిపత్రం అందించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించాలని కోరారు. దీనిలో భాగంగా మంథని మండలంలోని ఉప్పట్ల లిఫ్ట్ ఇరిగేషన్, భూపాలపల్లి జిల్లా వల్లెంకుంట లిఫ్ట్ ఇరిగేషన్, పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉప్పట్ల లిఫ్ట్ఇరిగేషన్ పథకం ద్వార దాదాపు మండలంలోని 2,500 ఎకరాలకు సాగునీరు అందించేదని గోదావరి వరదలతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం దెబ్బతిని పనిచేయటం లేదని ఆయన పేర్కొన్నారు. దీనితో దీనికింద ఉన్న ఆయకట్టు రైతులు సాగునీరు అందక పంటలు సాగుచేయలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేరొన్నారు. ఇక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం యధావిధిగా పనిచేయటానికి దాదాపు రూ.60లక్షల వరకు మరమ్మత్తుల కోసం ఖర్చు అవుతుందని సంబంధిత అధికారులు ప్రతిపాదనలు చేశారని ఈపథకాన్ని ఉపయోగంలోని వెంటనే తీసుకవచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా వల్లెంకుంట లిఫ్ట్ఇరిగేషన్ పథకం గత 2019లో మొదలై 2020వరకు సగం మాత్రమే పూర్తయిందని ఇప్పటికి నిధులు లేక ఏలాంటి పనులు చేయకపోవటంత దాదాపు 250 ఎకరాల వరకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పలిమెల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఇటీవలి గోదావరి వరదలతో లిఫ్ట్ ఉన్న అప్రోచ్‌కూలి సబ్‌స్టేషన్‌లోకి నీరుచేరి చాలా వరకు దెబ్బతిన్నదని గోదావరి కోతతో లిఫ్ట్‌వరకు నీరురాకుండా పోతుందని ఆయన తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వార దాదాపు 900 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. మంథని నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను తిరిగి యధావిధిగా నడిచేవిధంగా అవసరమయ్యే నిదులను మంజూరుచేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌ను

# బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని ఆపే వరకు పోరాటం ఆగదు


- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణికి సంబంధించిన నాలుగు బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపే వరకు పోరాటం ఆగదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1 సిఎస్‌పి వద్ద బుధవారం జరిగిన బొగ్గు బాయి బాటలో భాగంగా ఆయన మాట్లాడారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తెలంగాణను దెబ్బ తీసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతుందని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరణ చేసేందుకు ఎంఎండిఆర్ 15 యాక్ట్ తీసుకువచ్చిందని అన్నారు. సింగరేణి కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుతుంది సిఎం కెసిఆర్ అని అన్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఉపేక్షించరి, రానున్న రోజుల్లో తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు గండ్ర దామోదర్ రావు, జాహిద్ పాషా, గుండు శ్రావణ్, సుభాష్, జలపతి, తిరుపతి రెడ్డి, జనగామ మల్లయ్య, వెంకటేష్, పుట్ట రమేష్, వడ్డెపల్లి శంకర్, కార్పొరేటర్లు ఇంజపురి పులేందర్‌తోపాటు పలువురు కార్పొరేటర్లు, నాయకులున్నారు.

# ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి రూ: 4016 బహుమతి

- ముదిమాణిక్యం సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ఆడపిల్ల పుట్టిన ప్రతి కుటుంబానికి రూ: 4016 చొప్పున ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సర్పంచ్ జక్కుల రవీందర్‌ను అభినందించారు. బుధవారం రోజున చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో మంగళవారం రోజున గ్రామపంచాయితీ ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ తమ సర్పంచ్ పదవీ కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని అయిదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా తమ గ్రామంలో డిసెంబర్ 2022 నుండి పుట్టిన ఆడపిల్ల కుటుంబానికి తాను వ్యక్తిగతంగా రూ: 4016 రూపాయల చొప్పున తన సర్పంచ్ పదవి కాలం ముగిసేంత వరకు ఈ విధంగా బహుమతిని అందజేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు గ్రామంలో 6గురు ఆడపిల్లలు పుట్టిన సందర్భంగా ఒక్కరికి 4016 రూపాయల చొప్పున ఆరుగురు ఆడపిల్లల కుటుంబాలకు ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చేతుల మీదుగా నగదును అందజేశారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర గ్రామాల ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. మండలంలోని ప్రజలు ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్‌ను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ముంజ శిరీష-ప్రకాష్, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధంగా సింగరేణి ఓసిపి 5, 3 కాంట్రాక్టు కార్మికులు

- బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఓసిపి 5, 3కి చెందిన కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర నాయకులు కౌశిక హరి తెలిపారు. గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియం వద్ద జరిగిన కాంట్రాక్టు కార్మికుల సమావేశానికి కౌశిక హరి హాజరై మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంట్రాక్టర్లు, సింగరేణి యాజమాన్యం అలసత్వం వహించడం వల్ల సమ్మె అనివార్యం కానుందని తెలిపారు. ఓసిపి 5, 3 పిసి పటేల్, ఆర్‌విఆర్, సుశీ ఇన్ఫ్రా కంపెనీ యాజమానులకు వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని నోటీసులు ఇవ్వడం జరిగిందని, పలు మార్లు మాట్లాడామని, స్పందించని నేపథ్యంలో సమ్మె నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహావాది రామన్న, గోపగోని నవీన్ గౌడ్, శాడవేని రాజు, బిబ్బెర తిరుపతి, వంశీక్రిష్ణ, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేకు సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానం చేశారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో సావిత్రి బాయి పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, గద్దల శశిభూషణ్, శనిగరపు రామస్వామి, యాసర్ల చిరంజీవి, ప్రశాంత్, రాజయ్య, గడ్డం శ్యాంకుమార్ తదితరులున్నారు.

# జిల్లాలో కార్మిక చట్టాలు అమలు చేయాలి

- లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో కార్మిక చట్టాలను అమలు చేయాలని లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లు, పత్తి మిల్లు, కోళ్ల ఫాములలో వలస కూలీలను తీసుకొని వచ్చిన తక్కువ జీతాలు ఇస్తూలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. చట్టంలో పొందుపరిచిన అంశాలను సరైన పద్ధతిలో అమలు చేయాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని, వలస కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్, ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్, మంచిర్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు లత, మొగురం మేరియా, నాయకులు ఆరెపల్లి ప్రభాకర్, గాలిపల్లి శేఖర్, నవీన్, వంశీ, శేఖర్, శ్రీనివాస్ తదితరులున్నారు.



# మహిళా బంధు ముఖ్యమంత్రి కేసీఆర్

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**బీర్‌పూర్,ప్రభాతవార్త :** మహిళా బందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్,అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళ కోసం ప్రవేశపెట్టారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో బీర్‌పూర్ మండల జన జాగృతి మహిళా సమాఖ్య వారి రైతులకు అద్దె పరికరాలు అందించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం మండలానికి చెందిన 24 మందికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.4.40 లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని,మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని,మహిళలు ఒక్కతాటిపై నిలిచి రైతుల పరికరాలు అద్దెకు ఇవ్వడం,లాభాలు ఆర్జించడం ద్వారా ఆనందదాయకమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 18 వేల కోట్ల రూపాయలు మహిళ సమాఖ్య ఉపయోగంలో ఉన్నాయని,తిరిగి చెల్లించడంలో జగిత్యాల నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.

**రైతులు సైతం పంట మార్పిడి ద్వారా లాభాలు మంజూరు..:** బిడి పెన్షన్,ఆరోగ్య లక్ష్మి,కెసిఆర్‌కిట్,అమ్మఒడి వాహనం,షిటీమ్స్ ఏర్పాటు,కళ్యాణలక్ష్మి,మాతా శిశు ఆసుపత్రి ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.

**విద్య,వైద్యానికి ర్ట్రాషంలో అధిక ప్రాధాన్యం..:** ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే నిధుల నుండి రూ.10 లక్షలు జూనియర్ కాలేజికి మంజూరు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్,కెడిసిసి జిల్లా మెంబర్ రాంచందర్‌రావు, జిల్లా మండల రైతు బంధు సమితి సభ్యులు కొలుముల రమణ, రాజేశం, మాజీ జెడ్పిటిసి శంకర్,వైస్ ఎంపిపి లక్ష్మణ్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు రమేష్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, డిఆర్‌డివో పిడి సుధీర్, ఎపిఎం రజిత, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**- ప్రధానోపాధ్యాయులు కోనేటి సమ్మయ్య**

**- జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మాక్ పోలింగ్ నిర్వహణ**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే నమూనా ఎన్నిక (మాక్ పోలింగ్) నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పదకొండు మంది విద్యార్థులు నామినేషన్ దాఖలు చేయగా విత్ డ్రా సమయంలో ఆరుగురు విద్యార్థులు తమ నామినేషన్ విత్ డ్రా చేసుకోగా ఐదుమంది విద్యార్థులు ఎన్నికల బరిలో నిలవగా నమూనా ఎలక్షన్ నిర్వహణలో భాగంగా విద్యార్థులు రిటర్నింగ్ అధికారిగా మహమ్మద్ సోహా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా బి.రాంచరణ్, ప్రిసైడింగ్ అధికారిగా బి.శ్రీనిత్య, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారిగా కె.శ్రీలక్ష్మి, పోలింగ్ ఆఫీసర్గా టి.భార్గవి, కార్యక్రమ గైడ్ టీచర్గా ఎన్.స్వరూప, పనిచేయగా పాఠశాల విద్యారుథలు పోల్ చీటీలు చేతపట్టుకొని క్యూలైన్లో నిలబడి స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఎస్ఎంసి చైర్మన్ కొత్తపలి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎంతో శ్రమకోర్చి ఈ కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయ బృందానికి పేరెంట్స్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను, ఓటు హక్కును వినియోగించుకునే తీరును విద్యార్థులకు తెలియజేయడానికి నమూనా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోనేటి సమ్మయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన ఎస్ఎంసి కమిటీకి, భారతి ఫౌండేషన్ వారికి, కార్యక్రమాన్ని గైడ్ చేసిన అధ్యాపకురాలు ఎన్.స్వరూపకు, గ్రామ ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బరిగెల దేవయ్య, దేవిరెడ్డి హన్మంతరెడ్డి, బి.లక్ష్మి కిరణ్మయి, ఇటికల సుధాకర్, వి.లలిత, బి.రమాదేవి, టి.జమున, ఎస్.రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో విజేత ఆర్థో హాస్పిటల్ ప్రారంభం



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విజేత ఆర్థో హాస్పిటల్ను బుధవారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ, రాష్ట్ర టెక్స్టైల్ అండ్ పవర్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్మోహన్రావులు ప్రారంబి.ంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందు బాటులో ఉండేలా అత్యాధునిక హంగులతో ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఏర్పాటు చేసి వేములవాడ ప్రాంతంలోనే 24 గంటలపాటు అత్యవసర వైద్య సేవలు అందించేలా ఏర్పాటు చేసిన ఆసుపత్రి సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహ్మద్, కౌన్సిలర్లు యాచ మనేని శ్రీనివాసరావు, నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, ఇప్పపూల అజయ్, మారం కుమార్, నాయకులు పుల్కం రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్, నామాల లక్ష్మిరాజం, బిజెపి నాయకుడు కుమ్మ రి శంకర్, వైద్యులు మహేష్రావు, మనోహర్, హరికృష్ణ, రవీందర్, నిర్వాహ కులు గూడూరి మధు, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రుద్రంగి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని రుద్రంగి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రుద్రంగి ఎంపిటిసి మంచె లావణ్య రాజేశం అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్న సెంటర్ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో కంటి చూపు దోషం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టిందని, మండల ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారి ఆర్.సంపత్ మాట్లాడుతూ రుద్రంగి సెంటర్లో నేటి వరకు 600 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి 100కు పైగా పేషెంట్లకు ఉచితంగా అద్దాలు అందజేసినట్లు తెలిపారు., ఈ కార్యక్రమంలో నాయకులు ధర్న మల్లేశం, కంటి వైద్యులు శివరాజ్, డాటా ఎంట్రి అధికారి సతీష్, ఏఎన్ఎంలు రాజేశ్వరి, లావణ్య, సుజాత, రత్నమాల, రజిత, సుమలత, లక్ష్మినర్సు, శశికళ, లక్ష్మి పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఒకేరోజు నాలుగు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 22వ తేదీన ఒకేరోజు నాలుగు మోకాలి మార్పి శస్త్ర చికిత్సలు పూర్తి చేసినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ మండలం ఫాజుల్నగర్ గ్రామానికి చెందిన చిందం వీరవ్వ(62), మెట్పల్లి మండలం మసాయిపేట్ గ్రామానికి చెందిన కట్టే పెద్ద లక్ష్మి(56), కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన జుంబారాతి చిన్న నర్సయ్య(55), కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఇస్లావత్ చంద్రు(74) మోకాలు సంబంధించిన జబ్బుతో బాధపడుతూ ఆసుపత్రికి రాగా పరీక్షించి మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ సహకారంతో ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శశి, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వెంకట్, స్టాఫ్ నర్సు భాగ్యలక్ష్మి, అరుణ్ సాయి, కావ్య, ఓటి సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు వివరిస్తే కమిషనర్ మధ్యలో వెళ్లిపోవడం సిగ్గుచేటు

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



**వేములవాడ, ప్రభాతవార్త :** దేవాలయ సమస్యలను వివరిస్తుండగా కమిషనర్ మధ్యలో వెళ్లిపోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆరోపించారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి విచ్చేసిన కమిషనర్ తీరుపై బిజెపి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేసిన కమిషనర్ అనిల్ కుమార్ చైర్మన్ చాంబర్లో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పారిశుధ్యం లోపించిందని, కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని కమిషనర్ను ప్రశ్నిస్తే మధ్యలో లేచి వెళ్లిపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతకానీ కమిషనర్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. నెలరోజుల్లోపు సమస్యలు పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# గ్రామంలో ఊరేగిన శ్రీరేణుక ఎల్లమ్మ మాత

**- మంగళహారతులతో స్వాగతం పలికిన భక్తులు**



**చందుర్తి, ప్రభాతవార్త :** సిద్దోగం కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లు తల్లి విగ్రహ మూర్తులను గ్రామంలో బుధవారం ఊరేగించారు. సిద్దోగం కార్యక్రమంలో భాగంగా రేణుక ఎల్లమ్మ గడ పావనాన్ని గౌడ సంఘం వారు డప్పు చప్పుళ్లతో గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లికి గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికి పూజలు చేశారు. సిద్దోగం కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో అమ్మవారు పులకరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్గౌడ్, నాయకులు కాసారపు గంగాధర్గౌడ్, బుర్ర వెంకట్గౌడ్, శ్రీనివాస్గౌడ్, శంకర్గౌడ్, శ్రీకాంత్గౌడ్, పల్లి మల్లేశంగౌడ్, పల్లి రవిగౌడ్, పల్లి రాములు, తాళ్లపెల్లి మహిపాల్, పల్లి ప్రశాంత్, వికృతి ఎల్లయ్యగౌడ్, కాసారపు రాములుగౌడ్, కొండ సత్తయ్య, కొండ రాములు, కోల రవి, కాసారపు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమ నిర్వహణ



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో నిర్వహించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆర్టీసీ వలన ప్రయాణీకులకు కలిగే లాభాలు, ఆర్టీసీ అందిస్తున్న రాయితీలు, ఆర్టీసీ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రజలకు వివరిస్తూ ప్రజల నుండి సలహాలు సూచనలు స్వీకరించి మెరుగైన సేవలు అందించడానికి ప్రజలకు చేరువయ్యే కార్యక్రమమే ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్ప శ్రీధర్, శ్రీనివాస్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కోల పర్శరాములు, పలువురు గ్రామస్తులో పాటు ఆర్టీసీ అధికారులు పిఎల్ఎన్ రావు, రాంరెడ్డి నాయక్ రాజయ్య, శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ అర్బన్ మండలంలోని శ్రీరాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.బి.రాజగోపాల్ తెలిపారు. ఈ సదర్భంగా భారత ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మై భారత్ హు గేయాన్ని విద్యార్థులు వినిపించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజగోపాల్ మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కును పొందిన విద్యార్థులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాఖాధిపతులు రవికుమార్, సయ్యద్ శహబాజ్, సంధ్యవాణి, కృష్ణ మనోహర్, రవీందర్, శ్రీనివాస్, రహ్మాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**- ఎంపీపీ శరత్‌రావు**

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీపీ జనగామ శరత్‌రావుకు కంటి వైద్య పరీక్షకు వచ్చిన ఓ అవ్వకు మధ్య ఆసక్తికర సంభాషన జరిగింది. కంటి పరీక్ష కేంద్రానికి పరిశీలించడానికి వచ్చిన ఎంపీపీ కంటి పరీక్ష చేసుకొని అద్దాలు తీసుకుంటున్న అవ్వను గమనించి ఎంపీపీ స్వయంగా తన చేతులలో ఆ అవ్వకు అద్దాలు తొడిగి అవ్వా ఈ అద్దాలు పెట్టుకున్నంక చూపు ఎట్లుంది అని అవ్వను అడగ్గా నీ మోము చూడ చక్కగా కనపడుతుంది బిడ్డా నువ్వా కేటీఆర్, కేసీఆర్ సల్లగుండాలే బిడ్డా అన్న ఆసక్తికర



సంభాషణ సాగింది. కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును పీహెచ్‌సి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్న ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియో గించుకోవాలని ప్రభుత్వం నిర్మూ లించగలిగే అందత్వ నివారణ తెలంగాణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని కంటి చూపు పరీక్ష కోసం ప్రైవేటు ఆసుత్రికి వెళితే కనీసం రెండువేల రూపాయల ఖర్చు అవుతుందని, కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా పరీక్షించి అవసరమైన వారికి మందులు, అద్దాలు ఉచితంగా ఇస్తారు కావున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాప్రతినిధులు ఎవరి పరిధిలో వారు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలు కార్యక్రమాన్ని వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఎంపీపీతో మాజీ ఏఎంసి చైర్మన్ అంజన్‌రావు, యూత్ నాయకులు శీలం స్వామి, బైతి నవీన్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్తమ ఉద్యోగులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులను యాజ మాన్యం ఎంపిక చేసింది. ఉత్తమ సూపర్ వైజర్‌గా వకీలుపల్లి మైన్ సర్దార్ మాదం శంకర్, ఉత్తమ ఉద్యోగులుగా ఓసిపి 3 డ్రిల్ ఆపరేటర్ ఆరెల్లి మల్లికార్జున్, టర్నర్, మేకనిస్ట్ పెద్దపల్లి రాజేశం, సిహెచ్‌పి కన్వేయర్ ఆపరేటర్ ఆడేపు శ్రీనివాస్, వకీలుపల్లి మైన్ సపోర్ట్‌మెన్ పోతరాజుల రాజయ్య, జనరల్ మజ్దూర్ బండి సమ్మయ్యలను ఎంపిక చేసింది. అదేవిధంగా ఉత్తమ అధికారిగా ఓసిపి 3 ఎస్ఎస్ఓ డివై సంపల్లి నర్సింగ రావును, ఉత్తమ సింగరేణీయన్‌గా ఓసిపి 3 ఇపి ఆపరేటర్ అమదూత వెంకటేశ్వర్లును ఎంపిక చేసింది. నేడు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వీరికి సన్మానం చేయనున్నారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి

**- జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రభుత్వ లక్ష్య సాధనకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయా లని జడ్పి చైర్మన్ పుట్ట మధూ కర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో 1వ, 2వ, 4వ, 7వ స్థాయి సంఘం సమావేశాలను నిర్వహించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, పనులపై జడ్పి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి వాటి పరిధిలో జిల్లాలో జరుగుతున్న పనుల గురించి చర్చించారు. జిల్లా ప్రజా పరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనులపై చైర్మన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, జడ్పిటిసిలు రాంమ్మూర్తి, తిరుపతి రెడ్డి, స్వర్ణలత, నారాయణ, కో ఆప్షన్ సభ్యులు దివాకర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి ఎమ్మెల్యే పరామర్శ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారిపడి గాయపడిన 18వ డివిజన్‌కు చెందిన మెగులూరి వీరయ్యను బుధవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వీరయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు మేడి సదయ్య, బాలసాని స్వామి గౌడ్, పులి రాకేష్ తదితరులున్నారు.

## మల్లెపల్లి పంచాయితీలో చెక్‌పవర్‌కోసం వార్డుసభ్యుని ఎన్నిక

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం మల్లెపల్లి గ్రామ పంచాయతీలో ఉపసర్పంచ్ రాధమ్మకు ఉన్న జాయింట్ చెక్‌పవర్‌ను రద్దుచేయగా కొత్తగా 3వ వార్డు సభ్యుడు చెలిమల సంజయ్‌ను బుధవారం ఎంపివో శేషయ్య సూరి సమక్షంలో ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ రాధమ్మకు ఉన్న జాయింట్ చెక్ పవర్‌ను కలెక్టర్ ఆదేశాలతో రద్దుచయగా రెండవ సంతకం దారుని కోసం బుధవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మూడవ వార్డు సభ్యుడు చెలిమల సంజయ్‌ని వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సర ్పంచ్ ఎరుకల తిరుపతమ్మ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఐదవరోజు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటి డిఎం హెచ్ఓ వనిత, కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు అందరు వచ్చి అందత్వ నివారణ లేకుండా చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్య శాఖమంత్రి తన్నిరు హరీష్‌రావు సంకల్పించారని అన్నారు. ప్రజలు తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పరీక్షలు చేయించుకున్నవారికి కంటి అద్దాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తాళ్లపల్లి సుజాత శ్రీనివాస గౌడ్,డా. అద్నాన్, డా. కార్తిక్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రవి నాయక్, ఎంపిహెచ్ ఒ ఉమా మహేశ్వర్, సూపర్‌వైజర్‌లు, సెక్రటరి ప్రవళిక, ఎఎన్ఎం సుమలత, వార్డు సభ్యులు నెల్లి శంకరమ్మ, పంజాలి బొందిగౌడ్, అంగన్‌వాడి టీచర్ మల్లిశ్వరి, లావణ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయితి ఆవరణలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం మీకిచ్చిన హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే బాద్యత మీదే అని అన్నారు. ప్రజా ప్రతినిధిని మీరే ఎన్నుకునే అవకాశం ఓటు హక్కు ద్వారా ఉందని అవగాహన కల్పించారు. అంతేకాక ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకుని మీ హక్కును బాద్యతను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. కార్తిక్, సెక్రటరి ప్రవళి, టీచర్ విజయశ్రీ, అంగన్‌వాడి టీచర్ మల్లిశ్వరి, లావణ్య, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ రవి నాయక్, ఎంపిహెచ్ ఉమా మహేశ్వర్, హెల్త్ సూపర్‌వైజర్‌లు, ఎఎన్ఎం సుమలత, నాయకులు ఆవుల అశోక్ కనుకయ్య, రాజు, శ్రీను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత

**-దాతను సన్మానించి ఆలయ కమిటీ సభ్యులు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీప్రసన్న సీతారామాంజనేయ ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ కొండ్ల అశోక్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాన్ని అందించారు. ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేసిన దాత ఆర్ఎంపి డాక్టర్ కొండ్ల అశోక్‌ను ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సముద్రాల రమేష్, ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు తీర్థాల మల్లయ్య, పెట్టెం నారాయణ, పెట్టెం లింగయ్యతోపాటు గ్రామస్థులున్నారు.



## ఉప సర్పంచ్ ఫిర్యాదుతో విచారణ చేపట్టిన డిఎల్‌పిఓ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం దరియాపూర్ గ్రామ పంచాయతీలో అవినీతి జరిగిందని గ్రామ ఉప సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు ఇటీవల పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టాలని కలెక్టర్ డిపిఓను ఆదేశించగా, డిపిఓ సూచనల మేరకు డిఎల్‌పిఓ రాంబాబు దరియా పూర్‌లో బుధ వారం విచారణ చేపట్టారు. ఈ సంద ర్భంగా గ్రామ పంచాయతీ కార్యాల యంలోని రికార్డులను పరిశీ లించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు వివరించారు. విచారణ నేప థ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను ఆయన వెంట తీసుకెళ్లారు. పంచాయతీ నిధులు దుర్విని యోగం జరిగి నట్లయితే ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు తదుపరి చర్య లుంటాయని తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ అక్తర్, గోపి, ఎంపీవో వేణుమాదవ్, పంచా యతీ కార్యదర్శి సరిత ఉన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

## -జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఓటు హక్కు ఎంతో ఆవశ్యకత కలిగి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల రాజ్ అన్నారు. బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయితో కలిసి జిల్లా అధికారులతో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి ప్రారంభమై జనకాపూర్, కుమ్రం భీం చౌక్,అంబేద్కర్ చౌక్ మీదుగా తిరిగి కలెక్టరేట్ భవనానికి బైక్ ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులతో, ఉద్యోగులతో జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును శాంతియుత,ప్రశాంత వాతావరణంలో కుల,మత, వర్గ, వర్గ ప్రాంత విభేదాలు లేకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వినియో గించుకుని ప్రజాస్వామ్యంలో సమర్థవంతమైన నాయక త్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటు ఆవశ్యకత, విలువ ఓటర్లు అయిన వైరాగడే శంకర్, తుకారాం, లక్ష్మి, భూదేవి, నూతనంగా ఓటు నమోదు చేసుకున్న నివాహారిక, దేవేం దర్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

## - కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**



సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కల్గి ఉండాలని కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సోనియా విద్యార్థులకు సూచించారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల రక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టెక్నాలజీతో సైబర్ నేరాలు జరిగే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొంత మంది సైబర్ నేరాల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారని అలాంటి వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని సైబర్ నేరాలకు చెక్ పెట్టాలంటే సైబర్ పోలీసుల సూచనలు తప్పక పాటించాలని అన్నారు. విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి మాయమాటలకు మోసపోవద్దని అన్నారు. ఫోక్సో, బాల్య వివాహాల చట్టాలు, మోసాలు, బాల్య వివాహాలు, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ తదితర అంశాలపై, చట్టాల గురించి భరోసా సెంటర్ సేవల గురించి విద్యార్థినులకు తెలియజేశారు. అనంతరం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులచే జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, చింతగూడ గ్రామ కార్యదర్శి హరీష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వి.గులాబ్‌రావు, మోహన్ దుర్గం, సాంబశివరావు, ప్రదీప్‌కుమార్, వై.శైలజ, పోలీసుల సిబ్బంది, కారోబార్ కె.మహేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మండలంలోని తుంగపెల్లి గ్రామంలో తుంపెల్లి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే, జడ్పి చైర్‌పర్సన్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని తెలిపారు. క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిగె మల్లికార్జున్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్ వరలక్ష్మి, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, ఎంపిటిసి సావిత్రి మల్లేష్, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, రాపర్తి కార్తిక్, తుంపల్లి యూత్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్‌ఫండ్

## - జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలా మారిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నివాసంలో కాగజ్‌నగర్ మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 2,25,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని సీఎం సహాయ నిధి ద్వారా నిరుపేదలెందరలో లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రతీ ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. దళితబంధు, రైతుబంధు, రైతుభీమా, ఆసరా పింఛన్‌లాంటి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, మాజీ జడ్పిటిసి లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్, బీఆర్ఎస్ నాయకులు ధర్ని రాములు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షపై చర్చ కార్యక్రమాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి

## - డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో పరీక్షపై చర్చ కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణంలోని భట్టుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, శ్రీ విశ్వశాంతి,ఇక్బాల్‌తో పాటు వివిధ పాఠశాలల్లో వ్యాచరణ, డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రచించిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాన్ని లైబ్రరీలో పెట్టుకోవడానికి ప్రధానోపాధ్యాయులకు బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పరీక్షలు రాసే హైస్కూల్, ఇంటర్ విద్యార్థుల ఒత్తిళ్లు తగ్గించడానికి ఈనెల 27న ఉదయం 10 గంటలకు నరేంద్ర మోదీ విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇస్తారని ఈ కార్యక్రమాన్ని ఎల్ఈడి ప్రొజెక్టర్ ద్వారా ప్రతి ఒక్క స్కూల్‌లో సంబంధిత వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులకు సూచించాలని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే అంశంపై మార్గదర్శనం చేసి పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఏకాగ్రతంబలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటేషన్‌లో విజేతలకు ఈనెల 27న బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందాడే సుధాకర్, కారిక్, మలాజు నవీన్, మోర్లె మహేష్, నల్ల అంజన్న, కోసారి విజయ్, అల్లూరి అజయ్ కుమార్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# సిపిఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఆవుల పంపిణి

**తిర్యాని,ప్రభాతవార్త:**



తిర్యాని మండలంలోని పంగిడిమాదర పంచాయితీలో నాబార్డు సంస్థ ఆర్థిక సహాయంతో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గిర్ జాతి ఆవులను బుధవారం సిపిఎఫ్ బృంధం పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ ప్రతినిధి విజయ్,సిపిఎఫ్ ప్రాజెక్ట్ అధికారి కె కుమార్‌లు మాట్లాడుతూ గిరిజనులకు లైవ్లీహుడ్ పథకం క్రింద ఈ ఆవులను పంపిణి చేయడం జరుగుతుందన్నారు. భూమిలేని నిరుపేదలను అలాగే వితంతువులను 9మందిని ఎంపిక చేసి వారికి పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ గిర్ జాతి ఆవులు ఎక్కువగా పాలు ఇస్తాయాని అలాగే వీటి పాలలో మంచి పోషకాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంగిడిమాదర పంచాయితీ సర్పంచ్ సిడాం జంగు,సిపిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు సిడాం లచ్చు,కోఆర్డినేటర్లు బొల్లం మహేందర్,కైలాష్,పశువైద్య శాఖ సహాయకులు సురేష్,రైతులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన నాయకులు

**ఆదిలాబాద్,ప్రభాతవార్త:**



దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, కజ్జర్ల గ్రామ పెద్ద చింతలపల్లి దేవారెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు దుసా సంతోష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. బట్టిసావర్గాం నుంచి కజ్జర్ల గ్రామం వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. మంత్రి సానుకులంగా స్పందించి త్వరలో చేయిస్తానని హామీ ఇచ్చారు.

# నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

గ్రామాల అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ఆత్రం సక్కును కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎంపిపి అరిగె మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్,సర్పంచ్ కోరేంగా లింగులు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలోని గ్రామాలకు బీటి రోడ్డు, వంతెనలు, కల్వర్టులు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ పంద్రా షేకు, తదితరులు ఉన్నారు.



# మాల సంక్షేమ సంఘం నూతన భవన ప్రారంభం

జైనథ్, ప్రభాతవార్త:



నిర్మాణాలు చేపట్టడంలో ప్రథమ స్థానంలో ఉందని ఎమ్మెల్యే జోగురామన్న పేర్కొన్నారు..జైనథ్ మండలంలోని కాప్రి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే జోగురామన్న ప్రారంభించారు. మొదట మాల సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 50లక్షలతో గీత మందిరం కళ్యాణ మండపానికి శంకు స్థాపన చేశారు. అలాగే నంద మైసమ్మ ఆలయానికి భూమి పూజ చేసే పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో అన్ని కుల సంఘాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల నిర్మాణాలను చేపట్టి భక్తి భావాలను పెంపొందిస్తుందన్నారు.గత పాలకులు ఎక్కడైనా ఆలయాల నిర్మాణం చేపట్టారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. బీజేపీ ఒకే ఒక్క రామ మందిరం నిర్మించి ఓట్ల ఆడగడం ఎంత వరకు సమంజసమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, ఆదిలాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఇందిరా రామ్‌రెడ్డి, ప్రశాంత్, జైనథ్ మార్కెట్ వైస్ చైర్మన్ వేణుయాదవ్, నోముల వెంకటి, కేశవ్, రమేశన, తదితర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆలయాలలో వాస్తవాలు మాట్లాడాలి కానీ కొంత మంది నాయకులు ఆలయం పేరుతో ఓట్లు దండుకునే పనిలో పడడం హాస్యస్పదంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల

# రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో గిరి విద్యార్థులు రాణించాలి

**- ఐటీడీఏ పీఓ కె.వరుణ్‌రెడ్డి**

**-హాకీ క్రీడాకారులకు ఘన సన్మానం**

ఉట్నూర్, ప్రభాతవార్త: గిరిజన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఐటీడీఏ పీఓ కె. వరుణ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ క్రీడల్లో ద్వితీయ స్థానం సాధించిన గిరిజన క్రీడా పాఠశాల, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులను డీడీ దిలీప్‌కుమార్‌తో కలిసి ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి హాకీలో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని అన్నారు. జట్టులో 14 మంది ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఉండడం, ఆ జట్టు రాష్ట్ర స్థాయిలో గెలుపొందడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని కొనియాడారు. ఉట్నూర్‌లో ప్రత్యేక హాకీ క్రీడా మైదానాన్ని రెండు నెలల్లో ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రీడాకారులకు ప్రత్యేక డైట్‌తో పాటు హాకీ స్టిక్స్, క్రీడా దుస్తులు అందిస్తామని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను భువనేశ్వర్‌లో జరుగుతున్న ప్రపంచ హాకీ క్రీడా పోటీలను తిలకించేందుకు పంపించాలని డీడీ దిలీప్‌కుమార్‌ను ఆదేశించారు.



ఈకార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి కె. పార్థసారథి, ఏటీడీఓలు క్రాంతి, నిహారిక, ప్రధానోపాధ్యాయులు ఉత్తమ్, శ్రీనివాస్, మధుసూదన్, హేమంత్, గోవింద్, కోచ్‌లు శేఖర్, సునంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కే ప్రధాన హక్కు

**-తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఓటు హక్కే ప్రధాన హక్కు అని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో 13వ జాతీయ ఓటు హక్కు దినోత్సవం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులతో మండల కేంద్రంలో నిర్వహించి ఓటు హక్కు గురించి అవగాహన కల్పిస్తూ ఓటు హక్కు గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల నిర్వహించిన సమావేశంలో జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఓటుతో ప్రజాస్వామ్యంలో ఇష్టమైన ప్రజాప్రతినిధులను ఎన్నుకొని అభివృద్ధి పర్చుకోవచ్చున్నారు. స్థానిక సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంఆర్‌ఓ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ రమకాంత్, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ఎస్‌ఎంసీ చైర్మన్ గంగన్న, డీటీ సంతోష్, రెవెన్యూ సిబ్బంది విజయ్ అరవింద్, సాయి పాఠశాల ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, మురళీధర్, రాజేందర్, అజయ్, మచేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల పంట సాగు చేయాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుమారి గ్రామంలో అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం 2023ని పురస్కరించుకొని చిరు ధాన్యాలపై అవగాహన కల్పిస్తూ రోడ్‌షో, ర్యాలీని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్‌స్వామి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చిరు ధాన్యాల పంట సాగు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాజు, రైతు బంధు కో ఆర్డినేటర్ గడ్డం భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేశ్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈఓ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని తేజపూర్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను, నేరడిగొండ కేజీబీవీ పాఠశాలను ఆదిలాబాద్ జిల్లా విద్యాధికారి ప్రణీత సందర్శించారు. అంతేకాకుండా కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా ఉండాలని, క్రీడల్లో వచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా ఉద్యోగాలకు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. అంతేకాకుండా పిల్లలకు భోజనం తీరును పరిశీలించారు. ఏమైన సమస్యలు ఉంటే విద్యాధికారి దృష్టికి తీసుకురావాలన్నారు.

## నిధులు వెంటనే విడుదల చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

దళితబంధు 2022-23 సంవత్సరం నిధులు 17,700 వందల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని కేజీవీపీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తూ చివరగా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు జితేందర్ మాట్లాడారు. దళితబంధు పథకంలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. ఎమ్మెల్యేలకు లబ్దిదారులకు ఎంపిక బాధ్యతలు ఇవ్వడం ఫలితంగా కేవలం వారి కార్యకర్తలకే పెద్దపీట వేసి అర్హులైన లబ్దిదారులను పట్టించుకోకుండా వారికి అన్యాయం చేస్తున్నారాన్నరు.వెంటనే స్పందించి కేటాయించిన నిధులు విడుదల చేయాలని రాజకీయ జోక్యం లేకుండా దళిత బంధు పథకం అమలు చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ నటరాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జితేందర్, ప్రధాన కార్యదర్శి రేంజర్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, ఆశన్న, ఆశబాయి, అనిల్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## రక్తదానం చేసిన యువకులు

ఉట్నూర్, ప్రభాతవార్త:





మండలంలోని చాందూరి గ్రామానికి చెందిన గిరిజన మహిళ కుడిమేత రాధ రక్తహీనతతో బాధపడుతూ ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో రక్తం అవసరమవగా వెంటనే స్పందించిన ఉట్నూర్‌కు చెందిన యువకులు యూసుఫ్ ఖాన్, షైక్ సుమేర్, బ్లడ్ డోనేట్ చేయడం జరిగింది. వారి వెంట ఎంఎస్ మోసిన్‌ఖాన్, సోహెల్, షైక్ అయ్యాస్, అర్బుల్ల జ్ఞానూ, జుబేర్‌ఖాణ్, అబ్రార్ అహ్మద్ పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న నాగోబా జాతర

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా జాతర బుధవారం కూడా భక్తులు భారీగా తరలిరావడంతో జాతర జనసంప్రదమైంది. ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో దర్శనం కోసం గంటల తరబడి బారులు తీరారు. నాగోబా దేవతను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

**బెత్తల్ దేవునికి ప్రత్యేక పూజలు...**

మెస్రం వంశీయులు చివరిగా బుధవారం ఉదయం బేతల్ దేవుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. కొత్తగా బెటింగ్ (పరిచయం) అయిన కోడళ్ల మెస్రం పెద్దవారికి పాదాభివందనం చేశారు. అనంతరం మెస్రం వంశీయులు తమ వెంట తెచ్చిన వేదురు కర్రను పట్టుకొని బేతల్ ఏగరారు. ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్‌లోని ఖందేవ్ జాతర ప్రారంభించడానికి తిరిగి పయనమయ్యారు.

## 13వ జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఆర్‌డీఓ

ఉట్నూర్, ప్రభాతవార్త:



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ఆర్‌డీఓ కె. సురేష్ అన్నారు. బుధవారం 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ ఐబీ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాఠశాలల విద్యార్థులు, అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌డీఓ పాల్గొని మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులు, అధికారులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ భోజన్న, ఎంపీడీఓ తిరుమల, ఎంపీపీ జయవంతరావు, వైస్ ఎంపీపీ బాలాజీ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# మన రేపటి భవిషత్తు కోసం సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశమే "ఓటు హక్కు"

**-జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి**



కలెక్టరేట్, ప్రభాతవార్త: సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశమే "ఓటు హక్కు" అని అర్హత గల ప్రతి ఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి అన్నారు. బుధవారం 13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వేణుతో కలిసి హాజరై అందరితో జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ఎన్నికల్లో వినియోగించుకోవాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 18సం॥లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటరు నమోదుకు ప్రామాణికంగా ఉన్న జనవరి 1వతేదీని ఓటర్ల సౌకర్యార్థం మార్పు చేస్తూ జనవరి1, ఏప్రిల్1, జులై1, అక్టోబర్1తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని, 18సం॥లు నిండిన వారు జనవరి 1వ తేదీ వరకు వేచి చూడకుండా ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. 17సం॥లు నిండిన వారు ముందుగానే తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని, 18సం॥లు నిండిన తర్వాత ఓటరు జాబితాల వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి కల్పించిందని, దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే ఓటు హక్కును అర్హత గల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. నూతనంగా ఓటు నమోదు చేసుకున్న వారు వారి ఓటు నమోదుపై పరిశీలించుకోవాలని, ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో పేరు కలిగిన ప్రతి ఒక్కరు తమ వివరాలను సరి చూసుకోవాలని తెలిపారు. ప్రజలు తాము ఉన్న ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళినప్పుడు తమ ఓటును తప్పనిసరిగా ప్రస్తుత ప్రాంతానికి బదిలీ చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు కుల, మత, వర్ణ, ప్రాంత విబేధాలకు తావు లేకుండా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటును నిస్పక్షపాతంగా, పారదర్శకంగా వినియోగించుకున్నప్పుడే సమర్థవంతమైన నాయకత్వం ఎన్నుకోబడుతుందని అన్నారు. ఎన్నికల ఒక్క రోజు నగదు, వస్తువులు ఇతర ప్రలోభాలకు లోనట్లయితే 5సంవత్సరాల కాలం మనతో పాటు మన కుటుంబ జీవితాలను వారికి రాసి ఇచ్చినట్లేనని తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉంటుందని, దేశ జనాభాలో మహిళలు దాదాపు 50శాతం ఉన్నారని, యువత, మహిళలు ముందుకు వచ్చి ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని, మార్పు అనేది మొదటగా మన నుండి వ్యక్తిగతంగా ప్రారంభమవ్వాలని, ఎన్నికలు మన రేపటి మన భవిష్యత్తు కోసం సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడమేనని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఓటరు జాబితా రూపకల్పనలో అధికార యంత్రాంగం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. 5సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగినప్పటికి ప్రభుత్వ పరంగా, భారత ఎన్నికల సంబంధిత పనులు జరుగుతూనే ఉంటాయని, ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన బూత్ స్థాయి అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడంతో పాటు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

మంచిర్యాల, ప్రభాతవార్త: జాతీయ ఓటరు దినోత్సవాన్ని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రేరణతో రాసి ప్రశంసలు పొందిన "ఓటరు చైతన్య గీతం" రాసిన పాఠశాలకు చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, రచయిత, కవి గుండెటి యోగేశ్వర్ ప్రతిజ్ఞ చేయించారు. ఓటర్ల దినోత్సవం ఆడియో పాటను వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రాయుధంలాంటి ఓటు హక్కుని ప్రతి పౌరుడు వినియోగించుకొవాలని మనోడని చూడకుండా మంచికి ఓటు వేయాలని ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా కుటుంబంలో సమాజంలో చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం దుర్గయ్య, ఉపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీనివాస్, ఉదయ్, మనోహర్ వర్మ, సునీతా దేవి, నీల్ కమల్, భాగ్యలక్ష్మి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయా పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలు, కార్యాలయ సిబ్బందిచే తహసీల్దార్ జోత్స్న ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ

జాతీయ ఓటరు దినోత్సవం జనవరి25-2011 సంవత్సరం నుండి జరుపుకుంటున్నామని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా మన దేశంలో 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటును నమోదు చేసుకొవడానికి అవగాహన కల్పించడం అని తెలిపారు. విద్యార్థులు తమ గ్రామాలలోని ప్రజలకు, యువకుల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, గుడ్ షెఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఎంబడి రమేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు



## జంతువుల పట్ల కరుణ భూత దయ కలిగి ఉండాలి

**-జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.రమేష్**

మంచిర్యాల, ప్రభాతవార్త:



జాతీయ జంతు సంరక్షణ పక్షోత్సవాలను పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ఈ ర్యాలీ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వై.రమేష్ ప్రారంభించారు. అంతకుముందు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్51ఏ(జీ) అదికరణ ప్రకారం జంతువులు సంరక్షణ ఈ భూగోళంపై నివసిస్తున్న ప్రతి పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. అడవులు, వన్యజీవులు, సరస్సులు, నదులు, సహజ నర్యావరణాన్ని రక్షించడం మెరుగుపరుచుకోవడం ప్రతి పౌరుడు పాటించి మన మంచిర్యాల జిల్లాలో జంతువులు ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ డా.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా అతిథులుగా జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైసింగ్ ఆఫీసర్ కె.చౌదరి, పర్యావరణ పరిరక్షకుడు గుండెటి యోగేశ్వర్ జంతువులు పర్యావరణ పరిరక్షణపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్.ఎం వేణుగోపాల్, సి.శ్రీనివాస్, ఉదయ్, శ్రీనివాస్ వర్మ, నీల్‌కమల్ భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి రూరల్ నూతన సీఐగా రాజ్ కుమార్ గౌడ్



బెల్లంపల్లి, ప్రభాతవార్త: బెల్లంపల్లి రూరల్ నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా రాజ్‌కుమార్ గౌడ్ నియమి తులయ్యారు. ఈ మేరకు మల్టీ జోన్ వన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా రామగుండం సీసీఆర్బీలో పనిచేస్తున్న రాజ్‌కుమార్ గౌడ్‌ను బెల్లంపల్లి రూరల్ సర్కిల్‌కు, బెల్లంపల్లి రూరల్ సర్కిల్‌లో పనిచేస్తున్న బాబూరావును రామగుండం సీసీఆర్బికి బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# మంచిర్యాల వార్త

## జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రతిజ్ఞ

లక్షెట్టిపేట, ప్రభాతవార్త:



లక్షెట్టిపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ చిందం చంద్రశేఖర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియొగించుకోవాలని, ఓటు మనకు రాజ్యాంగం ఇచ్చినటువంటి గొప్ప వరమని, ఓటు ద్వారా మనల్ని పరిపాలించే సమర్థవంతమైన నాయకులను మనం ఎన్నుకునే అవకాశం ఉందన్నారు. ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుంటే మనకు అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్‌లు పెట్టం తిరుపతి, ఎంబడి రమేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓం అష్టోత్తర యోగా పీఠ్ అధ్యక్షునికి ఘనంగా సన్మానం

మంచిర్యాల, ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల యందు ఓం అష్టోత్తర యోగా పీఠ్ అధ్యక్షుడు ముక్త వేణుగోపాల్‌ను యోగా గురూజీ గుండా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత మంగళవారం నుండి వారం రోజుల పాటు 40మందితో కూడిన శబరిమల యాత్ర, కన్యాకుమారి, తీర్థయాత్రలను దిగ్విజయంగా పూర్తి చేసుకోని క్షేమంగా మంచిర్యాల తిరిగి చేరుకున్నందున ఈ యొక్క యాత్రను విజయవంతం చేయడంలో భాగంగా ముందుండి నడిపించినందుకు వేణుగోపాల్‌ను యోగా సభ్యుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యోగా పిట్ సభ్యులందరు పాల్గొన్నారు.

## నాగోబాను దర్శించుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఆర్‌సీఓ



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఆదివాసీల ఆరాధ్య దైవం మండలంలోని కేస్లాపూర్ గ్రామం లో కొలువుదీరిన నాగోబాను బుధవారం ఉమ్మడ ఆదిలాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులలా ఏఆర్‌సీఓ మహేశ్వ ర్‌రావు దర్శించు కున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగోబా ఆల య, జాతర చరిత్రను మెస్రం వంశీయులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో లక్షెట్టిపేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలితకుమారి,ఉపాధ్యాయులు సురేష్, మహేశ్, ఉపరావు, సత్యరాజ్ పాల్గొన్నారు.

### వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన ఆర్కే5 గని కార్మికులు

నస్పూర్, ప్రభాతవార్త: 2022 విజిలెన్స్ పక్షోత్సవాల సందర్భంగా సింగరేణి సంస్థ అవినీతి నిర్మూలనపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఆర్కే-5 గని కార్మికులు సత్తా చాటారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన 7విభాగలలో 4 బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన బొమ్మిడేని రంజిత్ కుమార్(జనరల్ మజ్దూర్), ఎండి ఇబ్రహిం(సీనియర్ మైనింగ్ సర్దార్), గజ్జి సునీల్ కుమార్(సీనియర్ అండర్ మేనేజర్), రెడపాక లక్ష్మి నర్సయ్య(కోల్ కట్టర్)లను గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ అభినందించారు. ప్రతిభ కనబర్చిన ఆర్కే-5 ఉద్యోగులకు ఏరియా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జియం చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

# ఫిబ్రవరి 15లోగా సమీకృత కలెక్టరేట్ పనులు పూర్తిచేసి సిద్ధం చేయాలి

## - రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను ఫిబ్రవరి 15వ తేదిలోపు అన్ని పనులు పూర్తిచేసి సిద్ధం చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకేచోట లభించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టర్ నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ సముదాయ పనులను జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు వేగవంతంగా అందుతాయని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించే విధంగా భవన ఆవరణలో పూలు, పండ్లమొక్కలను నాటి సంరక్షించేవిధంగా చర్యలు తీసుకోవాలని, విద్యుత్‌కు సంబంధించిన టవర్స్, తదితర పనులు, రహదారుల నిర్మాణం పనులు, సివిల్ గ్రౌండింగ్, కాంపౌండ్ వాల్, లిఫ్ట్ పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో నూతన కలెక్టరేట్ ప్రారంభించేందుకు తేది, సమయం ముహుర్తం ఖరారు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్, అదనపు కలెక్టర్ హేమంత్‌బోర్కడే, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్



నిర్మల్, ప్రభాతవార్త : 13వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో పాటు జిల్లా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విద్యార్థులు, ఉద్యోగులచే కలెక్టర్ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్స రాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకో వాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఏడాదిలో 4 సార్లు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ 1వ తేది నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే 17 సంవత్సరాలు నిండిన యువత కూడా ముందస్తుగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. ఈ ర్యాలీలో అదనపు కలెక్టర్‌లు హేమంత్‌బోర్కడే, రాంబాబు, డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, డిఈవో రవీంధర్, జిల్లా అధికారులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నిర్మల్ పట్టణం అభివృద్ధి జరుగుతుందని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గంఢ్రత్ ఈశ్వర్ అన్నారు. బుధవారం ఆయన నిర్మల్ పట్టణంలోని గుల్జార్ మార్కెట్, ద్యాగవాడ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న విద్యుత్ స్థంభాలను పరిశీలించారు. జరుగుతున్న పనులను సంబంధిత కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేసుకోవడం ద్వారా ప్రజలకు, వాహనదారులకు సౌకర్యవంతంగా ఉందన్నారు. 42 వార్డుల్లో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో పట్టణాన్ని మోడల్ సిటీగా రూపొందిస్తామని తెలిపారు. ఇందులో కౌన్సిలర్లు తౌహీద్ ఉద్దీన్ రప్పు, మతిన్, ఎడిపెల్లి నరేంధర్, రిటైర్డ్ డిఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యంమత్తులో భార్యను హత్యచేసిన భర్త

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : మద్యం మత్తులో భార్యను హత్యచేసిన భర్తను భైంసా రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా భైంసా ఏఎస్పీ కిరణ్ ఖారే విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో సట్ల సురేఖను తన భర్తనే చంపారని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా సురేఖ భర్త పరారీలో ఉండడంతో అనుమానంగా ఉన్న వ్యక్తిని విచారణ చేయగా తనే ఈ హత్యచేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. రమేష్ మద్యం మత్తులో గొంతునొక్కి ఈ ఘటనకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు అతనిపై సెక్షన్ 302కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు.



# జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీలో అపశృతి

## - స్పృహతప్పి పడిపోయిన విద్యార్థి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీలో అపశృతి జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు సంయుక్తంగా పాల్గొని ఓటు యొక్క అవగాహనను కల్పించే ఉద్దేశంతో వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులను రప్పించి కలెక్టరేట్ కార్యాలయం నుంచి మంచిర్యాల చౌరస్తా వరకు జాతీయ ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంలో శాంతినికేతన్ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి సాయితేజ స్పృహతప్పి పడిపోయాడు. గమనించిన మిగతా విద్యార్థులు , ఉపాధ్యాయులు విద్యార్థికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స నిర్వహించి ఆసుపత్రికి తరలించారు.



# నిర్మల్ వార్త



## శ్రీ సాయిబాబా ఆలయ హుండీ లెక్కింపు



ఖానాపూర్, ప్రభాతవార్త : ఖానాపూర్ పట్టణంలోని శ్రీ సాయిబాబా జాతర సందర్భంగా సాయిబాబా వారికి భక్తులు సమర్పించినటువంటి కట్న కానుకలు హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ సాయిబాబా ఆలయ కమిటి అధ్యక్షులు, ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం జాతర సందర్భంగా శ్రీ సాయిబాబాకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగిందని, హుండీ ఆదాయం మొత్తం 404300 రూపాయల ఆదాయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కొక్కుల ప్రదీప్, కోశాధికారి ఖడ్గం శేకరయ్య, కోశాధికారి కరిపె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఐలేని అశోక్‌రావు, సంయుక్త కార్యదర్శి దేవతి రాజేశ్వర్, ప్రచార కార్యదర్శి సింగు ప్రవీణ్, ఆలయ కమిటి సభ్యులు మహజన్ జితేంధర్, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకున్న లోలం గ్రామస్థులు

నిర్మల్, ప్రభాతవార్త :



దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామంలో సర్పంచ్ ఒడ్నం సవిత కృష్ణ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేంధర్, పంచాయతీ కార్యదర్శి దిలీప్, ఉపాధ్యాయులు, రాజేశ్వర్, లావణ్య, నవ్య,శ్రీలేఖ, అంగన్‌వాడీ టీచర్ కళావతి, శ్యామల, గ్రామాభివృద్ధి కమిటి మల్లేష్, చిన్నయ్య, మహిపాల్, నరేష్, భూమేష్, దేవన్న, ప్రభాకర్, నరహరి, లావణ్య, నర్సవ్వ, స్వప్న, గ్రామస్థులు తదితరులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## వినోద్ నాయక్ ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్లు పంపిణీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలో వాలీబాల్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వందలాది యువత తరలివచ్చారు. ఈసందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న నాయకులు పట్టించుకోకపోతే ఇలా ప్రతిపక్షంలో ఉన్న తాము యువత ఈ రకంగా సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సోయంబాపురావును ప్రశ్నించినందుకు తమ నాయకులను, కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి వేషాలు ఇంకా నడవవన్నారు.రమేశ్ రాథోడ్ ప్రజా ఘోష కాకుండా రమేశ్ రాథోడ్ ఘోష పెట్టుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆనంద్రావు, పెందోర్ ప్రభాకర్, వెంకట్రావు, గణేష్, జహీర్, నాగోరావ్, ఉత్తమ్, భావరాజ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో వెల్లువిరుస్తున్న వైవిధ్య జాతుల మొక్కలు

**- పునరుత్పత్తితో విభిన్నమైన మొక్కలకు జీవం**

**- ఆకట్టుకుంటున్న కొండగోగు పువ్వు**

**రామగిరి, జనవరి25, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఫారెస్టు విభాగం ఆధ్వర్యంలోని నర్సరీలో అంతరించిపోతున్న వైవిధ్య జాతుల మొక్కలకు ప్రాణం పోస్తున్నారు సింగరేణి ఆర్జీ3 జీయం సూచనలతో ఫారెస్టు డిజియం బానోతు కర్ణ నాయక్. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వర రావు సూచనలతో ఫారెస్టు విభాగం డిజియం బానోతు కర్ణ నాయక్ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే మాత్రమే ప్రథమ స్థానం కాదని, మానవ మనుగడకు స్వచ్ఛమైన పర్యావరణంను అందించడంలోనూ ముందుడాలనే, అదే విధంగా అంతరించిపోతున్న జీవన వైవిద్యా జాతులకు సంబంధించిన అనేక రకాల మొక్కలను వివిధ రాష్ట్రాల్లోంచి తీసుకచ్చి ప్రత్యేక శ్రద్ధతో పెంచుతున్నారు. అంతే కాకుండా వివిధ దేశాల్లో లభ్యమయ్యే వివిధ రకాల మొక్కల విత్తనాలను సేకరించి పునరుత్పత్తిని సైతం చేస్తూ మానవ మనుగడకు స్వచ్ఛమై పచ్చదనం అందివ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నారు.

**పునరుత్పత్తితో విభిన్నమైన మొక్కలకు జీవం..:** ప్రస్తుత మానవాళి మనుగడకు, అదే విధంగా వచ్చే రేపటి యువ భావితరాల భవిష్యత్తుకు స్వచ్ఛమైన పర్యావరణంను అందించడంలోనూ భాగంగా వివిధ ప్రాంతాల్లో మాత్రమే అరుదుగా లభించే మొక్కలు మన ప్రాంతంలో ఎక్కడ (అరుదుగా దొరికే) దొరకని కొన్ని విభిన్నమైన రకాల మొక్కల కొండగోగు, ఎర్రచందనం, కోరేషియా మొదలగు విత్తనాలను ప్రత్యేక శ్రద్ధతో సేకరింస్తున్నారు. అంతే కాకుండా వాట పైప్రత్యేక దృష్టితో సింగరేణి ఆర్జీ3 పరిధిలోని సెంటీనరీకాలనీ నర్సరీలో నిత్యం ఫారెస్టు డిజియం బానోతు కర్ణ నాయక్ పర్యవేక్షణలో పెంపోదించుతూ విభిన్నమైన మొక్కలకు జీవం పోయ్యడమే కాకుండా స్థానికంగా కార్మికులను, కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన పర్యావరణంను అందించడంలో మొదటి వరుసలో ఉంటున్నారని పలువురు అభినందిస్తున్నారు.

**ఆకట్టుకుంటున్న కొండగోగు పువ్వు:** సింగరేణి సంస్థలోనే ప్రత్యేక శ్రద్ధతో





కొండగోగు పువ్వును మొక్కను రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో ప్రత్యేక శ్రద్ధతో పెంచుతున్నారు. ఈ వృక్షం కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే పెరుగుతుంది. జీవన వైవిద్యంలో భాగంగా ఈ కొండగోగు చెట్టు కేవలం ప్రతి సంవత్సరంలో పుష్య మాసం, హేమంతఋతువు, డిసెంబర్ నెల నుంచి ఫిబ్రవరి నెలలో మాత్రమే పువ్వులను వికసింస్తుంది. ఈ పువ్వులను తిరుపతి దేవస్థానంలో పూజకు ప్రత్యేకంగా వినియోగింస్తారు. అదే విధంగా శేషాచలం అడవులో చెట్టు పువ్వులు పూసే మూడు నెలల కాలంలో చెట్టుకున్న ఆకులన్ని నేలరాలిపోతాయని కేవలం పువ్వులు మాత్రమే అడవికి అందంగా కనిపింస్తాయి, ప్రసుత్తం ఈమొక్క సెంటీనరీకాలనీలోని నర్సరీలో బాటసారులను, కార్మికులను, కార్మికు కుటుంబాలను చూస్తూ చెట్లపై సంస్థ పెట్టిన శ్రద్ధతో మురిసిపోతూ ఆర్జీ3 జీయం టీవిరావుతో పాటు సంబంధిత డిజీయం బానోతు కర్ణ నాయక్, వివిధ అధికారులకు కృషి అభినందనీయమంటున్నారు.

# దేశ భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉంది

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ ఓటర్ల చేతిలో ఉంటుందని, దీనిని అందరూ గుర్తుంచుకొని ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకొని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటుందని , 2011 నుంచి జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. భారత దేశ భవిష్యత్ ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



అనంతరం కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. 5 గురు సీనియర్ సిటిజన్‌లకు కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, అధికారులు కలెక్టరేట్ ఎఓకే వై.ప్రసాద్, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఎలక్షన్ డిటి ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు.సమీకృత జిల్లా కలెక్టర్,నర్సింగ్ కాలేజి 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసుకొని ప్రతి 5సంవత్సరాలు ఎన్నికలు నిర్వహించు కొవడం జరుగుతుందని అన్నారు.2011 నుండి జాతీయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు.ప్రలోబాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు.ఓటురుగా నమోదు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుదంని అన్నారు.ఓటరు దినోత్సవం వేడుకలో అందరితో పాటు ఓటు హక్కు వినియోగం సంబంధించిన




ప్రతిజ్ఞన అదనపు కలెక్టర్ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పి సిఈవో గౌతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ మాగ్జిన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఉప్పట్ల కేసారం వద్ద నూతనంగా నిర్మించిన మెయిన్ మాగ్జిన్ గదులను హైదరాబాద్ డిప్యూటీ కంట్రోల్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ మనోజ్ వాసుదేవ్ దూదే బుధవారం తనిఖీ చేశారు. ఓసిపి 5 విస్తరణలో భాగంగా 5వ ఇంక్లయిన్ వద్ద ఉన్న మెయిన్ మాగ్జిన్ గదులను క్షణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అనే దానిపై తనిఖీలు నిర్వహించారు. వారి వెంట ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ ఎం.నర్సింహా రావు, డిజిఎం సివిల్ ధనుంజయ్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం స్టోర్స్ సజన్ మెహ్రా, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, ఇఇ స్టోర్స్ వరప్రసాద్, జెఇ రాధాక్రిష్ణ తదితరులున్నారు.



# గణతంత్ర వేడుకలకు బురుజు ముస్తాబు

**- ధర్మారంలో పురాతన బురుజుకు కొత్త రంగులు - ఆసక్తిగా తిలకిస్తున్న నాయకులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని పురాతన బురుజు గణతంత్ర వేడుకలకు ముస్తాబైంది.గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న బురుజుకు సర్పంచ్ గున్నాల అరుణ భారత దేశ జెండా కలర్లను వేయించారు. దీంతో కొన్నేళ్లుగా పనికి రాకుండా ఉన్న బురుజుకు కొత్త రంగలు అద్ది, గణతంత్ర వేడుకలకు సిద్ధం చేయడంతో స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఈ గణతంత్ర వేడుకలను బురుజు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన సర్పంచ్ అరుణ తెలిపారు. ఈ వేడుకలకు స్థానికులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆమె కోరారు. ఆమె వెంట గున్నాల లక్ష్మన్, వార్డు సభ్యుడు తీగల వెంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ శశిలు ఉన్నారు.

# 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్‌లో సర్వం సన్నద్ధం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** 74వ భారత గణతంత్ర దినోత్స వేడుకలకు పట్టణంలో సమీకృత జిల్లా కార్యాలయల సముదాయంలో ఐడిఓసి సిద్ధమైంది.గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఉదయం 9గంటలకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పతాక అవిష్కరణకు అనుగుణంగా ఏర్పాటు పూర్తి చేశారు.

# బిఆర్ఎస్‌వి కాలెండర్ అవిష్కరణ



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం క్యాలెండర్‌ను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ చేతుల మీదుగా బుదవారం హైదరాబాద్‌లో ప్రగతి భవన్‌లో అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సబ్బని హరిష్ పాల్గొన్నారు.

# అన్నోన్ ప్రాపర్టీ 196 స్క్రాప్ వాహనాల వేలం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో అన్నోన్ ప్రాపర్టీగా పరిగణించబడిన 196 స్క్రాప్ వాహనాలను ఈ నెల 30న బెల్లంపలి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో బహిరంగ వేలం వేయనున్నట్లు రామగుండం ఇన్‌ఛార్జి సిపి వి.సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు కార్డు, ఇతర వివరాల పత్రాలు వారి వెంట తీసుకొని, 8712656616, 9494026036కు సంప్రదించాలని కోరారు.

